www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 09 బుధవారం, అక్టోబర్ 01, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

తెలంగాణ | ఆంధ్రప్రదేశ్

9866330400

# త్వరలోనే నిజానిజాలు

## నన్ను ఏమైనా చేసుకోండి... మా వాళ్లను వేధించవదు

టీవీకే చీఫ్ విజయ్ భావోద్వేగ వీడియో

ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన

త్వరలోనే బాధితులను స్వయంగా కలుస్తానని వెల్లడి



2లో

# వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

## కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం

## కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు



వాషింగ్టన్, సెప్టెంబర్ 30:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినె ట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు మిగతా2లో...

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది

# మరిచారా..?

## మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం

## బిఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్



/హైదరాబాద్, సెప్టెంబర్ 30: బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్-బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు.

మిగతా2లో...



# జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

/హైదరాబాద్, సెప్టెంబర్ 30: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల చేసింది. జాబితాను అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు తెలిపారు. జూలై 1న అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ చేసినట్లు పేర్కొన్నారు. సవరణ అనంతరం జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6,106 మంది యువ ఓటర్లు, 2,613 మంది వృద్ధులు , 1,891 మంది దివ్యాంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా, 139 కేంద్రాల్లో 409 మిగతా2లో...



# పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించండి

- వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం..
- నిర్మలా సీతారామన్‌కు వివరించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి
- పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రితోనూ చర్చలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్30:ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మిగతా2లో...

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

- ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం
- ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి
- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట,సెప్టెంబర్30: తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో మిగతా2లో...



# అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

దసరా అయినా రూల్స్ తప్పవన్న జీహెచ్ఎంసి కమిషనర్



హైదరాబాద్, సెప్టెంబర్ 30: మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్‌ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్‌ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా మిగతా2లో...

# హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్



హైదరాబాద్, సెప్టెంబర్ 30: హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగేండ్లుగా ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్న సజ్జనార్‌ను.. మూడు రోజుల క్రితం ప్రభుత్వం హైదరాబాద్ సీపీగా బదిలీ చేసింది. ఇప్పటి వరకు సీపీగా ఉన్న సీవీ ఆనంద్‌ను హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ట్రాన్స్‌ఫర్ చేసింది. దీంతో మంగళవారం ఉదయం సీపీ కార్యాలయంలో ప్రత్యేక పూజల అనంతరం సీవీ ఆనంద్ నుంచి సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

- శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి
- ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి




హైదరాబాద్, సెప్టెంబర్ 30: ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే

మిగతా2లో...

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ



2లో

# త్వరలోనే నిజానిజాలు

**చెన్నై, సెప్టెంబర్ 30:** కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా.? స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకు పెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం" అని అన్నారు. సెప్టెంబర్ 27వ తేదీన కరూర్‌లో నిర్వహించిన విజయ్ రాజకీయ ర్యాలీకి పెద్ద ఎత్తున అభిమానులు రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 39 మంది ప్రాణాలు కోల్పోగా.. 83 మందికి పైగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన తమిళనాడు పోలీసులు ఇప్పటివరకూ ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఘటనపై విచారణ పూర్తి అయ్యే వరకూ విజయ్ ఎలాంటి ర్యాలీలు చేయకుండా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వాలని బాధిత కుటుంబసభ్యులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

# వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సినిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు.

# బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్

**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీ.వీ ఆనంద్ మంగళవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి బదిలీల్లో ఆయనను నగర పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రమోషన్ ఇచ్చారు. నగర్ పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్ నియమితులయ్యారు.

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా..?

(మొదటి పేజీ తరువాయి)

బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

# జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ కీలక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేసింది. జూబ్లీహిల్స్‌కు జరుగుతోంది ఉపఎన్నిక అయినా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నికపై ఆసక్తి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఆశించినన్ని సీట్లు దక్కకపోవడంతో.. ఈ ఉపఎన్నికతో నగరంలో తన ఉనికి చాటుకోవాలని చూస్తోంది. మరోపక్క బీఆర్ఎస్ పార్టీ ఉన్న సీటును కాపాడుకోవాడానికి వ్యూహాలు రచిస్తోంది. అయితే.. తుది జాబితా విడుదల కావడంతో త్వరలోనే ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది.

# అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

(మొదటి పేజీ తరువాయి)

కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది.

# హైదరాబాద్‌లో పలుచోట్ల మరోమారు వర్షం

**/హైదరాబాద్, సెప్టెంబర్ 30:** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు బాగా ఎండ కాసింది. 2.40 నిమిషాల సమయంలో ఉన్నట్టుండి భారీ వర్షం మొదలైంది. అరగంట పాటు వర్షం దంచికొట్టింది. ఉన్నట్టుండి వర్షం పడ్డంతో జనాలు తీవ్ర ఇబ్బందుపడాల్సి వచ్చింది. మరో నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడన ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది.

## పూర్వోదయ పథకం కింద
# ఏపీకి నిధులు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)

తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు.దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించి నట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. ÷నైల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ÷నైల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ÷నైల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

# చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

- **కట్టడం కూలి 9 మంది కూలీలు మృతి**



**చెన్నై,సెప్టెంబర్ 30:-** చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న కట్టడం కూలి 9 మంది కూలీలు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదం ఎలా జరిగిందంటే.. మంగళవారం ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఆర్చ్ నిర్మాణం జరుగుతోంది. ఈ సమయంలో ఊహించని విషాదం చోటుచేసుకుంది.ఆర్చ్ ఒక్కసారిగా కుప్పకూలింది. 30 అడుగుల పైనుంచి కిందపడింది. శిథిలాల కింద పడి 9 మంది కార్మికులు చనిపోయారు. ఓ కార్మికుడు అత్యంత తీవ్రంగా గాయపడగా.. పది మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గాయపడ్డ వారిని స్టేన్‌లీ గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించారు. దీనిపై ది అవదీ పోలీస్ కమిషనరేట్ స్పందిస్తూ.. 'ఆర్చ్ ఎందుకు కూలిందో సరైన కారణంగా ఇంకా తెలియరాలేదు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపింది.

## ట్యాంక్‌బండ్‌పై ఘనంగా
# సద్దుల బతుకమ్మ

**ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన**

**హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంట్టాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది..ల్గ÷తుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. 200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేదని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని హరీశ్‌రావు తెలిపారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డీ అని నిలదీసారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు. నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్‌లో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా అని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ చీరలు ఇచ్చారు నేను పట్టుచీరలు ఇస్తా అన్నాడు. పట్టుచీర లేదు ఉన్న చీర కూడా లేదు. మార్పు కాదు ఇది ఏమార్పు. నమ్మించి ఏమార్చి గొంతు కోసిండు రేవంత్ రెడ్డి. నీళ్ల విషయంలో అబద్దాలు, నియామకాల విషయంలో అబద్దాలు, నోరు తెరిస్తే అన్ని అబద్దాలే. కేసీఆర్ కిట్టు బంద్ అయింది. న్యూట్రిషన్ కిట్టు బంద్ అయింది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయింది. 9 ఏళ్లలో రూ. 20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు చెల్లించాడు కేసీఆర్. విద్యార్థులను నిర్లక్ష్యం చేసి ఒక రూపాయి ఇయ్యని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు లేని పరిస్థితి వచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడంతో దావఖానాలో సేవలు బంద్ అయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి కంచ గచ్చిబౌలిలో, బంజారాహిల్స్‌లో, జూబ్లీహిల్స్‌లో భూముల అమ్ముతా అని బయలుదేరిండు. సన్నవడ్లకు రూ. 1300 కోట్ల బోనస్ రేవంత్ రెడ్డి బాకీ పడ్డాడన్నారు. కోమటిరెడ్డి నరకమంటే బాగా నరుకుతాడు కానీ గుంతపడని రోడ్డు ఎక్కడైనా ఉన్నదా.. ఫ్యూచర్ సిటీ అని లేని సిటీకి ఆరు లైన్ల రోడ్ వేస్తాడట. ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోరంట. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్ కు భయపడి కాంట్రాక్టర్లు టెండర్లు వేయని పరిస్థితి. పైసలు లేవు అంటాడు.

# శ్వేత లక్ష్మీ వారాహి ఆలయంలో సామూహిక కుంకుమార్చన





**రేగొండ,ప్రతినిధి సెప్టెంబర్ 30(పీపుల్స్ న్యూస్):**దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించు కుని మండల కేంద్రంలోని శ్వేత లక్ష్మీ వారాహి ఆలయంలో ఉపాసకులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు అమ్మవారు మహా గౌరీ స్వరూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమార్చన లో పాల్గొని పూజలు చేశారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషిదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ, మాజీ ఎంపీటీసీ మైస సుమలత, భవాని మాల ధారణ స్వాములు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఆర్థిక సహాయం అందించిన.. మాజీ వార్డు సభ్యులు మైస సురేందర్




**రేగొండ ప్రతినిధి సెప్టెంబర్ 30 ( పీపుల్స్ న్యూస్):**నిత్యం గ్రామ పారిశుధ్య కార్మికులు గ్రామ పరిశుభ్రతకు కృషి చేయడంతో కార్మికుల పట్ల మాజీ వార్డు సభ్యులు మైస సురేందర్ బాసటగా నిలిచి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బతుకమ్మ దసరా ఉత్సవాల్లో నిత్యం పారిశుధ్యనికి కృషి చేస్తూ చాలు చాలని జీతంతో గడుపుతున్న కార్మికుల పట్ల రేగొండ టౌన్ పారిశుద్ధ కార్మికులకు ఆర్థిక సహాయం చేసిన మాజీ వార్డు సభ్యుడు మైస సురేందర్ అందజేశారు. గతంలో కూడా గ్రామంలో స్ట్రీట్ లైట్ల కోసం తమ వంతు ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే పారిశుద్ధ కార్మికులకు సద్దుల బతుకమ్మ , దసరా సందర్భంగా వీధుల్లో కొన్ని చోట్ల లైటింగ్ లేకపోవడంతో ఆర్థిక సహాయాన్ని అందించి స్ట్రీట్ లైటింగ్స్ (బల్బింగ్)గ్రామంలోని వివిధ వార్డులలో ఉన్న చీకటిని స్ట్రీట్ లైటింగ్స్ తో వెలిగించే దిశగా తన వంతు ఆర్థిక సహాయం చేయడాన్ని సురేందర్ ను గ్రామంలోని యువత పారిశుద్ధ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

# బెయిల్ పై విడుదలైన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి

**విమానాశ్రయంలో కలిసిన చౌళూరు మధుమతి రెడ్డి...**

**హిందూపురం సెప్టెంబర్ 30 :**సెంట్రల్ జైలు నుంచి సోమవారం పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి బెయిల్ పై విడుదలైన సందర్భంగా రాజమహేంద్ర (గన్నవరం) విమానాశ్రయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కార్యదర్శి మరియు రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి . ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుట్రలకు అన్యాయంగా తప్పుడు కేసులు లో రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న వైఎస్ఆర్సిపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి బెయిల్ పై విడుదల కావడం, పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పి కలిసి ఈ కేసులో నిష్పక్షపాతంగా, సురక్షితంగా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది.

# మాడల్ కోడ్ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుంది

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 30:** మాడల్ కోడ్ పంచాయితీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం రోజున జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు మాడల్ కోడ్ అమలులో ఉంటుందని, ఫేజ్-2 , ఫేజ్-3 లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయని, ఫేజ్ -1 లో ఎన్నికలు జరగవని, అభ్యర్థులు ఏమైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే సంబంధిత ఆర్డీవోల దగ్గర అనుమతి పొందాలని, ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయిలో ఎం.పీ.డీ.వో.లను, జిల్లాస్థాయిలో జడ్పీ.సీ.ఈ.ఓ, డి.పి.ఓ.లను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జె.డ్పి సీ.ఈ.ఓ. నరేందర్, డి.పి.ఓ. వీర బుచ్చయ్య, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.

# మత్తు వీడని యువత, పిచ్చి చేష్టలు.....

**నల్లగుంట లో తాగి ప్లెక్సీలు చింపి,**
**కూర్చొనే బెంచి లు ధ్వంసం....**
**రోజు రోజు కు తప్పుదారి పడుతున్న యువత....**
**పలుమార్లు గ్రామ పెద్దలు హెచ్చరించిన**
**ఫలితం లేదు....**





**ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్, సెప్టెంబర్30( పీపుల్స్ న్యూస్):** వెంకటాపూర్ మండలం లోని నల్లగుంట గ్రామంలో యువత పూర్తి తప్పుదారి లో పోతున్నారు.అర్ధరాత్రి వరకు ఊళ్లో తిరుగు తూ పిచ్చి చేష్టలు చేస్తున్నారు.నల్లగుంట గ్రామం లో సోమవారం రోజున సద్దుల బతుకమ్మ వేడుకల అనంతరం అర్ధ రాత్రి సమయం గుర్తు తెలియని వ్యక్తులు గ్రామం లో కష్టపడి పోలీస్ జాబ్ సాధించిన అధికారులు అందరూ కలిసి ఐక్యత తో ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్స్ నీ చింపారు.బస్టాండ్ వద్ద ఉన్న బెంచీలను ద్వంసం చేశారు.దీని పై గ్రామ పెద్దలు, అధికారులు వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో దుండగులపై కేసు పెట్టడం జరిగింది .దీని పై ఎస్ఐ చల్ల రాజు దుండగులు ఎవరైనా గాని తప్పకుండా పట్టుకుంటాం.కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.గ్రామ యువత కు కూడా పండుగ అనంతరం ఒక మీటింగ్ ఏర్పాటు చేసి అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తాం అని చెప్పారు.గ్రామ పెద్దలు,గ్రామం లోని పోలీసు అధికారులు సైతం గ్రామంలోని యువతకు అవగాహన సదస్సు ను ఏర్పాటు చేయాలని అలాగే దుండగులకు శిక్ష పడేలా చూడాలని కోరారు.

# 'ఫ్రెండ్లీ పోలీసింగ్' లో బాలానగర్ మరో అడుగు

**- వృద్ధురాలి ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేత**





**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 30, (పీపుల్స్ న్యూస్ ) :** పోలీసులంటే ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించి, వారి ప్రతికూల భావనను మార్చడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తున్నట్లు బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపారు. ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో బాలానగర్ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్లో మరో ముందడుగు వేశారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు వృద్ధులు, దివ్యాంగుల కోసం సరికొత్త సౌలభ్యాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా, 65 ఏళ్ల వృద్ధురాలు సరికొండ భ్రమరాంబ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బాలానగర్ పోలీసులు, మంగళవారం ఉదయం ఆమె ఇంటికి వెళ్లారు. స్వయంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు వృద్ధురాలికి ఎఫ్ఐఆర్ కాపీని అందజేసి, అందులోని వివరాలను ఆమెకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ఇకపై వృద్ధులు, దివ్యాంగులు ఎఫ్ఐఆర్ కాపీల కోసం స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా పోలీసులే వారి ఇంటికి వెళ్లి అందజేస్తారని వెల్లడించారు. సున్నితమైన కేసుల్లో సివిల్ డ్రెస్సుల్లో వచ్చి ఎఫ్ఐఆర్ ఇస్తారని, అలాగే ప్రతి ఫిర్యాదుదారునికి వాట్సాప్ ద్వారా కూడా ఎఫ్ఐఆర్ పంపుతున్నట్లు వివరించారు. పోలీసుల సేవపై వృద్ధురాలు భ్రమరాంబ హర్షం వ్యక్తం చేస్తూ, సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ వినోద్, మహిళా కానిస్టేబుళ్లకు, అలాగే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతికి ధన్యవాదాలు తెలిపారు. ఈ వినూత్న కార్యక్రమంలో ఎస్ఐ వినోద్ కుమార్, మహిళా కానిస్టేబుల్ నావనీత, కానిస్టేబుల్ నర్సింహా పాల్గొన్నారు.

# హైదరాబాద్ నూతన సీపీగా విసి సజ్జనర్ బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 30, (పీపుల్స్ న్యూస్ ) :** హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా వీసీ సజ్జనర్, మంగళ వారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసీసీసీ)కి చేరుకున్న ఆయన.. సర్వమత ప్రార్థనల నడుమ బాధ్యతలను చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. నగరంలో పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రకటించారు. నగర ప్రజల భద్రతకు ఈ నూతన విధానం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్‌లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్-రోడ్డు భద్రత, మహిళా-చిన్నారుల భద్రత, టెక్నాలజీలో ఏఐ వినియోగం, సైబర్ క్రైమ్స్-ఆర్థిక నేరాల నియంత్రణ, 24/7 సిటిజన్ సర్వీసెస్-సిబ్బంది సంక్షేమం, తదితర అంశాలపై ఫోకస్ చేస్తామని తెలిపారు. యువత బంగారు భవిష్యత్‌ను నాశనం చేస్తోన్న డ్రగ్స్ మహమ్మారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. గతంలో నమోదు చేసిన డ్రగ్స్ కేసులను పునఃపరిశీలించి.. మూలాల్లోకి వెళ్లి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'హెచ్ న్యూ బృందాన్ని మరింత బలోపేతం చేసి.. 'సే నో టు డ్రగ్స్' ప్రచారం మాదిరిగా.. డ్రగ్స్‌పై కూడా అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. సైబర్ క్రైమ్స్ బారిన ఎక్కువగా వృద్ధులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ మోసాలకు గురవుతున్నారని అన్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై కాలనీలు, అపార్టెమెంట్లు, బస్తీలలో అవగాహణ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. కల్తీ ఆహారం అనేది ప్రజల ఆరోగ్యానికి పెను ముప్పుగా మారిందని, ఈ అంశంపై లోతుగా దృష్టి సారించి, కల్తీ ముఠాలపై చట్టప్రకారం తీసుకుంటామన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జటిలమవుతోంది. జీఎస్టీ తగ్గడంతో వాహనాల సంఖ్య కూడా పెరిగింది. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేస్తాం. రోడ్లపై ప్రజల సమయాన్ని ఆదా చేస్తాం. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తాం. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసేవారు రోడ్లపై తిరిగే సూసైడ్ బాంబుల వంటివారు. అలాంటి వారిని ఏమాత్రం ఉపేక్షించం." అని హెచ్చరించారు. ఆడపిల్లలు, చిన్నారులపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఎంతో కష్టపడి పనిచేసే హైదరాబాద్ పోలీసుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి రివార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు.మతసామరస్యానికి హైదరాబాద్ మారుపేరు. ప్రత్యేకమైన చరిత్రగల ఈ నగరంలో అందరూ కలిసిమెలిసి ఉంటున్నారు. గంగా యమున తెహజీబ్ సంస్కృతిని ముందుకు తీసుకెళ్తాం."అని సజ్జనర్ అన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో అడిషినల్ సిపి క్రైం.పి.విశ్వప్రసాద్, జాయింట్ సిపి ట్రాఫిక్.డి.జోయల్ డెవిస్ , జాయింట్ సిపి అడ్మిన్ పరిమళ హానా నూతన్ తో పాటు డీసీపీలు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం



**రాచకొండ, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 30, (పీపుల్స్ న్యూస్ ) :** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ మంగళవారం పదవీ విరమణ పొందిన సబ్ ఇన్స్పెక్టర్లు రవీంద్ర, సైబర్ క్రైమ్, ముకేష్ బాబు, మహిళాపోలీస్ స్టేషన్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సిసిఎస్ ఎల్బీనగర్, హెడ్ కానిస్టేబుల్ అశోక్ కుమార్, ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్ లను అడ్మిన్ డీసీపీ ఇందిర రాచకొండ పోలీస్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ సిపి సూచనలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. సిపి ఏర్పాటు చేసిన పెట్టిన పెన్షన్ డెస్క్ ద్వారా పెన్షన్ త్వరగా అందుతున్నందుకు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేసినారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ , ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, సీఏఓ అడ్మిన్ పుష్పరాజ్, ఎఏఓ అశోక్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ నాయుడు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కో ఆపరేటివ్ డైరెక్టర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

**ఖాజిపల్లిలో 101 సర్వే నంబర్ లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత..**









**జిన్నారం : సెప్టెంబర్ 30 (పీపుల్స్ న్యూస్):**జిన్నారం మండలం ఖాజీపల్లి లోని సర్వే నెంబర్ 101 లో కొందరు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగిస్తుండగా.. పీపుల్స్ న్యూస్ తెలుగు దినపత్రిక జిన్నారం రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లింది. అయితే వెంటనే స్పందించిన రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపేలా... ఆర్ ఐ జై ప్రకాష్ నారాయణ అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతానికి చేరుకుని అక్కడ జరుగుతున్న నిర్మాణాలను స్వయంగా ఆయన తొలగించారు. సమస్య ఏదైనా... అధికారులు దానిని పరిష్కారం చూపినప్పుడు ప్రజలలో అధికారుల పట్ల ఒక నమ్మకం, గౌరవం పెరుగుతుంది. జిన్నారం ఎమ్మార్వో, ఆయన బృందం ఖాజీపల్లి లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం వలన... ప్రజలలో అధికారులపై నమ్మకం, గౌరవం ఎంతో పెరిగింది. వాస్తవానికి ప్రభుత్వ అధికారులు అంటే కేవలం టైంకు ఆఫీసుకు వచ్చి, టైంకు పోతారే తప్ప ప్రజలకు అండగా ఉందామని ఆలోచన చేసే పరిస్థితి అతి కొద్ది అధికారులలో మాత్రమే ఉంటుందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఇకపోతే ఈ ప్రాంతంలో రెవెన్యూ అధికారులు కూల కూలగొట్టిన నిర్మాణాలు తిరిగి ప్రారంభించకుండా చూసే బాధ్యత కూడా జిన్నారం రెవెన్యూ అధికారుల దేనని ప్రజల భావిస్తున్నారు.

## పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దక్షిణ కొరియాలో ఏపీ మంత్రుల పర్యటన




**అమరావతి/దక్షిణ కొరియా:** దక్షిణ కొరియా లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన కొనసాగుతోంది. ఏపీకి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్నారు మంత్రులు నారాయణ బీసీ జనార్ధన్ రెడ్డి . దక్షిణ కొరియాలోని ఇండియా ఎంబసీ అధికారులు, ఏపీ ఈడీబీ అధికారులతో కలిసి ఈ పర్యటన కొనసాగుతోంది.మంగళవారం) ఉదయం కియ కార్ల పరిశ్రమ హెడ్ క్వార్టర్స్‌ని సందర్శించారు మంత్రులు.కియా సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు మంత్రుల బృందం. గ్లోబల్ మార్కెట్‌లో కియా కార్ల అమ్మకాలు, కియా యూనిట్‌ల విస్తరణపై చర్చించారు. ఏపీలో కియా యూనిట్‌కు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై మాట్లాడారు మంత్రుల బృందం. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు వివరించారు మంత్రులు. విశాఖపట్నంలో నవంబర్‌లో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు కియా ప్రతినిధులను ఏపీ మంత్రులు ఆహ్వానించారు.

## మత్స్యకారులకు మంత్రి అచ్చెన్న కీలక సూచన



**అమరావతి, సెప్టెంబర్ 30:** చేపల వేట సమయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని మత్స్యకారులకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. శ్రీలంక నావికా దళం విడుదల చేసిన ఏపీకి చెందిన నలుగురు మత్స్యకారులు మంగళవారం అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు కలిశారు. తమ విడుదల కోసం ప్రభుత్వం చేసిన కృషి చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. శ్రీలంక నుంచి ఈ మత్స్యకారులు.. కాకినాడ స్వస్థలం చేరుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి వారు పాలాభిషేకం చేసి.. ఆనందం వ్యక్తం చేశారు. తమ విడుదలకు సహాయ సహకారాలు అందించిన మంత్రి అచ్చెన్నాయుడికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇంతకీ ఏం జరిగిందంటే.కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు.. ఈ ఏడాది ఆగస్టు మాసం ప్రారంభంలో వ్యాపార నిమిత్తం తమిళనాడులోని నాగపట్టణం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు.. శ్రీలంక ప్రాదేశిక సముద్ర జలాల్లోకి ప్రవేశించారు. దీంతో వారిని శ్రీలంక నావిక దళ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఈ అంశాన్ని మత్స్యకారుల కుటుంబ సభ్యులు.. రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నేత సానా సతీష్ ద్వారా వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లారు.సీఎం చంద్రబాబు వెంటనే రంగంలోకి దిగి.. న్యూఢిల్లీలోని ఏపీ రెసిడెన్స్ కమిషనర్ అర్జా శ్రీకాంత్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. న్యూఢిల్లీలోని శ్రీలంక ఉన్నతాధికారులతో వరుస భేటీలు నిర్వహించి.. వారిని విడుదల చేసేందుకు మార్గాన్ని సుగమం చేశారు. అనంతరం వారు ఇటీవల న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆ తర్వాత వారి స్వస్థలం కాకినాడకు చేరుకున్నారు. వారు ఇంటికి చేరుకోవడంతో.. ఆ కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లువిరిసింది. దాంతో తమ విడుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మత్స్యకారులు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఆంధ్రా యువతిపై తమిళ పోలీసుల అత్యాచారం



**హైదరాబాద్ :** తమిళనాడు రాష్ట్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. తిరువన్నమలై(అరుణాచలం)లో ఏపీకి చెందిన ఓ 18 ఏండ్ల యువతిపై తమిళ పోలీసులు కామంతో చెలరేగిపో యారు. తన సోదరి ముందే నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి. అత్యాచారం చేశారు.వివరాల్లోకి వెళ్తే.. ఎంథాల్ బైపాస్ వద్ద నిన్న రాత్రి టమాటా లోడ్‌తో వెళ్తున్న ఓ గూడ్స్ వాహనాన్ని ఇద్దరు కానిస్టేబుల్స్ ఆపి తనిఖీలు చేశారు. తనిఖీల సందర్భంగా ఆ వాహనంలో ఉన్న యువతిపై పోలీసులు కన్నేశారు. అనుమానం ఉందంటూ దబాయిస్తూ.. ఆ యువతిని కొట్టి కిందకు దింపారు.తన సోదరి ముందే.. ఆమెను పక్కనే ఉన్న పంట పొలాల్లోకి బలవంతంగా లాక్కెళ్లారు ఇద్దరు కానిస్టేబుల్స్ సుందర్, సురేశ్ రాజ్. అనంతరంపై ఆమెపై విరుచుకుపడ్డారు. బాధితురాలి గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అప్రమత్తమయ్యారు. స్థానికులు అక్కడికి వచ్చేలోపు పోలీసులు పరారీ అయ్యారు. బాధిత యువతిని అంబులెన్స్‌లో తిరువన్నమలై ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనపై అప్రమత్తమైన పోలీసులు.. బాధితురాలిని ఆస్పత్రిలో విచారించారు. ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అయితే తన సోదరితో కలిసి అరుణాచలం దైవదర్శనానికి వచ్చినట్లు ఆమె పేర్కొంది. అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు కానిస్టేబుళ్ల ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు ఉన్నతాధికారులు చేశారు.

## స్కూటీపై వెళుతున్న ఇద్దర్ని ఆపి క్లాస్ పీకిన ఏపీ హోంమంత్రి అనిత.



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత విజయనగరం జిల్లా పర్యటనకు వెళ్లారు. మంత్రి చింతలవలస 5వ బెటాలియన్ సమీపంలో వెళుతుండగా.. రోడ్డు వేగంగా స్కూటీ నడుపుతున్న ఇద్దరు పిల్లల్ని (మైనర్లు) గమనించారు. వెంటనే తన సిబ్బందికి చెప్పి కాన్వాయ్‌ను ఆపించారు.. స్కూటర్‌పై వెళుతున్న ఇద్దరు పిల్లల్ని కూడా ఆపారు.. వారితో మాట్లాడారు. ఇద్దరు పిల్లల్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు పిల్లల్ని మందలించారు. అక్కడితో వదిలేయకుండా వెంటనే ఇద్దరు పిల్లల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని పోలీసులకు సూచించారు. ఇలా మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని హోంమంత్రి అనిత గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా మైనర్లకు వాహనాలు ఇవ్వడం మోటార్ యాక్ట్ ప్రకారం నేరం. ఒకవేళ ఎవరైనా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే జరిమానా విధించడంతో పాటుగా కేసులు కూడా నమోదు చేస్తారు. అయినా సరే కొందరు మైనర్లు వాహనాలతో రోడ్డుపైకి వస్తున్నారు. ఇటీవల విజయవాడలో ఓ మైనర్ స్కూటీతో ఢీకొట్టడంతో ఓ ఈ క్రమంలో మైనర్‌కు వాహనం ఇచ్చినందుకు తండ్రిపై కేసు నమోదు చేశారు పోలీసులు.

## ప్రభుత్వ విద్యా వ్యవస్థపై మంత్రి లోకేష్ నమ్మకం కలిగించారు



**అమరావతి, సెప్టెంబరు30 :** ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మార్పు తెచ్చి తల్లిదండ్రుల్లో ఏపీ మంత్రి నారా లోకేష్‌నమ్మకం కలిగించారని తెలుగుదేశం ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్ (వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేద్దామని మంత్రి నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు కేఎల్ఎస్ ఆర్ ఇన్‌ఫ్రా నుంచి లక్ష నోట్ పుస్తకాలు, పెన్నులను లోకేష్‌కు అందజేశానని తెలిపారు. ఉండవల్లి నివాసంలో లోకేష్‌ని కలిసి పేద విద్యార్థుల కోసం పుస్తకాలు, పెన్నులను కేఎల్ఎస్ ఆర్ ఇన్‌ఫ్రాసర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కార్యక్రమంలో భాగంగా (మంగళవారం) విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను లోకేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్ మీడియాతో మాట్లాడారు. పూలబొకేల బదులు విద్యార్థుల సహాయార్థం పెన్నులు, పుస్తకాలు ఇవ్వాలని లోకేష్ చెప్పారని.. ఈ పిలుపులో అంతా భాగస్వామ్యులు కావాలని సూచించారు రవిచంద్ర యాదవ్.సోషల్ మీడియా ద్వారా కులాల మధ్య చిచ్చుకు వైసీపీ యత్నిస్తోందని విమర్శించారు. కులాల మధ్య చిచ్చు, కుట్రలతో రాజకీయాలు చేద్దామనుకుంటున్న వైసీపీపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 15నెలల్లోనే విద్యుత్ చార్జీలు తగ్గించి సీఎం చంద్రబాబు చూపించారని పేర్కొన్నారు. మెరుగైన విద్యుత్ సంస్కరణల దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోందని ఉద్ఘాటించారు. అవాస్తవ ప్రచారాలను ప్రజల్లో నింపటమే వైసీపీ పనిగా పెట్టుకుందని ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రజలతో మమేకం అవ్వండి నేతలకు సీఎం దిశానిర్దేశం




**అమరావతి, సెప్టెంబర్ 30:** జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, పెన్షన్లు, విద్యుత్ సమర్థ నిర్వహణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (మంగళవారం) టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం చేసే సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి తెలిపారు. చేసిన పనులను ప్రజలకు చెప్పుకున్నప్పుడే... ప్రజల్లో ప్రభుత్వం పట్ల పాజిటివిటి పెరుగుతుందన్నారు. ప్రజలతో మమేకం కావడమే కాదని... ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని నేతలకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, నేతలు కేడరే పార్టీకి ప్రతినిధులన్నారు. పార్టీకి ప్రతినిధుల్లాంటి వారు తమ వ్యవహర శైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వెల్లడించారు.గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచిందని.. కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. పీక్ లోడ్‌లో కరెంట్ కొనుగోలు చేయకుండా.. స్వాపింగ్ విధానాన్ని అనుసరించామని. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చిందని తెలియజేశారు. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టామన్నారు. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని సూచించారు. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పెన్షన్ల నిమిత్తం కేవలం రూ.5500 కోట్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పుకొచ్చారు.ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోందని సీఎం అన్నారు. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు ఇస్తున్నామని. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నేతలను ఆదేశించారు. జీఎస్టీ సంస్కరణ లతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలన్నారు. సూపర్ సిక్స్-సూపర్ హిట్ దీన్ని ప్రజలకు చెప్పాలని. ఓనర్ షిప్ తీసుకోవాలని సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రజలకు తెలిస్తే. ప్రజలు మనవైపే నిలుస్తారన్నారు. ప్రజలు మనవైపు ఉంటే. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. కూటమిగా ఉన్నామని. అద్భుతమైన విజయాన్ని కట్టబెట్టారని. అంతకు మించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

## జగన్ ప్రభుత్వం హిందూ సంప్రదాయాన్ని భ్రష్టు పట్టించింది



**నెల్లూరు, సెప్టెంబరు30 :** హిందూ ధర్మానికి, ఆచార కార్యక్రమాలకి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో హిందూ సంప్రదాయాన్ని భ్రష్టు పట్టించిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హిందూ ధర్మ హామీలని 98 శాతం పూర్తి చేసిందని స్పష్టం చేశారు. (మంగళవారం) నెల్లూరులో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మీడియాతో మాట్లాడారు.వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. ఈ ఉత్సవాలను పెనుగొండలో నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ధూప దీప నైవేద్యాలు నిర్వహించేందుకు ఏపీలోని 5600 ఆలయాలకి రూ.10వేలు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. వేద విద్యార్థులకి నెలకు రూ.3వేల చొప్పున ఆరు వందల మందికి భృతి అందిస్తున్నామని స్పష్టం చేశారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.అర్చకులకి రూ.15 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందిస్తోందని ఉద్ఘాటించారు. ఆలయాల్లో నాయీబ్రాహ్మణులకి ట్రస్టు బోర్డు మెంబర్లుగా అవకాశం కల్పించామని గుర్తుచేశారు. ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకి రూ.25 వేల భృతి కల్పిస్తున్నామని తెలిపారు. దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డీజీపీలతో కూటమి ప్రభుత్వం కమిటీ వేసిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## 'నా బీసీ' మాటలు అర్థరహితం జగన్‌పై మంత్రి పార్థసారథి సెటైర్లు




**అమరావతి, సెప్టెంబర్ 30:** నేతి బీరకాయలో నేతి ఎలా అయితే ఉండదో.. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ చెప్పుకునే జగన్ రెడ్డికి ప్రేమ కూడా అదే విధంగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథివ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ సామాజిక న్యాయమని చెప్పడమే కానీ, ఆచరణ ఉండదని విమర్శించారు. బీసీ నాయకుడు చంద్రయ్యను వైసీపీ పాలనలో హత్య చేస్తే, ఆయన కుటుంబానికి జరిగిన అన్యాయానికి కూటమి ప్రభుత్వం మేలు చేస్తుంటే వైసీపీ అడ్డుకుంటోందని మండిపడ్డారు. దీన్ని బట్టి వైసీపీకి బీసీల పట్ల ప్రేమ ఎంత అనేది అర్థం అవుతోందన్నారు.జగన్ పాలనలో అన్ని ముఖ్యమైన పదవుల్లో గానీ, అఖరికి పార్టీ పదవుల్లో కూడా అగ్రవర్ణలతో, వారి సంబంధించిన సామాజికవర్గంతో ప్రభుత్వాన్ని నడిపారని విమర్శించారు. వైసీపీ రౌడీల చేతుల్లో, వైసీపీ అరాచక శక్తుల చేతుల్లో చంద్రయ్య బలయ్యాడని.. అన్యాయంగా బలైన చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. దీనికి వైసీపీలో బీసీలు అని చెప్పుకుంటున్న నాయకులు అందరూ కూడా సమాధానం చెప్పాల్సిందే అని మంత్రి డిమాండ్ చేశారు.వైసీపీలో బీసీలకు న్యాయం జరిగే పరిస్థితి లేనేలేదన్నారు. గతంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కేవలం నామమాత్రంగా కుర్చీలకు పరిమితం చేశారని మండిపడ్డారు. కొంతమందికి కుర్చీలు కూడా లేకుండా చేసి బీసీ కార్పొరేషన్ చైర్మన్లను అవమానించిన వైసీపీ తీరును ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు సామాజిక గౌరవం పెంచే విధంగా ప్రజలందరూ కూడా ఆలోచన చేయాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏ రాష్ట్రంలో కూడా మద్యం దుకాణాలు బీసీలకు కేటాయించిన దాఖలాలు లేవన్నారు.కూటమి ప్రభుత్వంలో గౌడ కులస్తులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్ కేటాయించడం, బలహీన వర్గాలు ఆర్థికంగా బలపడాలనే కాంక్ష తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో ఏవిధంగా ఉందో.. కూటమి ప్రభుత్వ ఆలోచన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. బీసీల హక్కులను కాపాడేందుకు త్వరలో ఒక చట్టాన్ని తీసుకొస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

## టెంపుల్స్ బదులు టాయిలెట్స్ కట్టమంటారా.షర్మిలపై మంత్రి ఆనం ఫైర్




**నెల్లూరు, సెప్టెంబర్ 30:** గడిచిన ఐదేళ్లలో దేవాదాయశాఖ ఎక్కడ ఉందో అర్థం కాలేదని.. భగవంతుడికి భద్రత లేకుండా పాలన సాగిందని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అంతర్వేదిలో రథం కాల్చివేశారని.. నాయుడుపేటలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు. అనేక దుర్మార్గాలు చేశారని... సనాతన ధర్మాన్ని మంట కలిపారని విమర్శించారు. ప్రస్తుతం అందరూ పవిత్రంగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. దేవాదాయ శాఖ పరిరక్షణ కోసం కంకణం కట్టుకుని పని చేస్తున్నామన్నారు. విజయవాడ దుర్గా ఆలయంలో దేదీప్యంగా పూజలు జరుగుతున్నాయని.. భక్తులకు వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.వేదాన్ని రక్షించుకోవాలని, నేర్చుకున్న వారికి వేతనం ఇస్తున్నామని తెలిపారు. పాలకవర్గం, అధికారులు.. ఆగమ పండితుల ఆదేశాల మేరకే పని చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. పూజలు లేని ఆలయాలను దూపదీప నైవేద్యం పథకం కింద పరిరక్షిస్తున్నామని తెలిపారు. భగవన్నామస్మరణ కోసం ఆలయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేవాదాయశాఖను ప్రక్షాళన చేస్తున్నామని... 476 ఆలయాలకు పాలకవర్గం ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. రూ.20 కోట్లు ఆదాయం ఉన్న ఆలయాలు ఎనిమిది ఉన్నాయని.. పాలకవర్గం నియామకానికి ఉత్తర్వులు ఇచ్చామన్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు బాగోలేవని..ప్రజా ప్రతినిధులు, నేతలు కేడరే పార్టీకి ప్రతినిధులన్నారు. పార్టీకి ప్రతినిధుల్లాంటి వారు తమ వ్యవహార శైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వెల్లడించారు.గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచిందని.. కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. పీక్ లోడ్‌లో కరెంట్ కొనుగోలు చేయకుండా.. స్వాపింగ్ విధానాన్ని అనుసరించామని. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చిందని తెలియజేశారు. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన. మతాన్ని తప్పుపట్టే విధంగా ప్రకటన చేయడం దురదృష్టకరం, బాధాకరమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇద్దరు బిడ్డలు హిందూ మతాన్ని విమర్శించడం బాధాకరమన్నారు. హిందూ మతాన్ని కించపరిచేలా రాష్ట్రంలో జగన్ పాలన సాగిందని వ్యాఖ్యలు చేశారు. హిందూధర్మాన్ని సనాతన ఆచారాలు మరిచిపోయారన్నారు. ఆలయాలకు బదులుగా టాయిలెట్లు కట్టమంటూ కించపరిచే విధంగా మాట్లాడటానికి సిగ్గుగా లేదా అంటూ ఫైర్ అయ్యారు. 1000 ఆలయాలు కట్టిస్తామని తాము చెబితే, షర్మిల టాయిలెట్లు కట్టమని మాట్లాడటం హిందువులని కించపరిచడమే అని అన్నారు. 'మీ భావం అర్థంకావడం లేదు. సుపరిపాలనలో అన్ని కులాలను గౌరవిస్తాం' అని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# టీవీకే కార్యకర్త ఆత్మహత్య కరూర్ ఘటనపై సూసైడ్ నోట్

**కరూర్:** సినీ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం కార్యకర్త ఒకరు ఆత్మహత్య చేసుకుని చనిపోవడం సంచలనంగా మారింది. కరూర్ జిల్లా లో టీవీకే ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దుమారం రేపుతున్న వేళ ఈ ఘటన మరింత సంచలనాలు సృష్టిస్తోంది. విల్లుపురం జిల్లాకు చెందిన అయ్యప్పన్ (51) చనిపోయే ముందు రాసిన సూసైడ్ నోట్ కలకలం రేపుతోంది.అయ్యప్పన్ (51) టీవీకే పార్టీ కార్యకర్త . ఆయన ఆదివారం తన తల్లిదండ్రులను చూసేందుకు స్వగ్రామమైన మైలంకు వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గదిలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటికి తిరిగి వచ్చిన తల్లి మునియమ్మల్ చుట్టుపక్కల వారికి సమాచారం అందించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడకు





చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయ్యప్పన్ గదిలో సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారువిజయ్ ప్రచారం సందర్భంగా 41 మంది ప్రాణాలు కోల్పోయిన కరూర్ తొక్కిసలాటకు డీఎంకే మంత్రి కారణమని ఆ లేఖలో రాశారు 'టీవీకే చీఫ్ విజయ్ కరూర్ వచ్చినప్పుడు తగినంత పోలీసు రక్షణ లేదు. మంత్రి సెంథిల్ బాలాజీ కారణంగానే ఈ విషాదం జరిగింది. ఇందులో పోలీసుల ప్రమేయం కూడా ఉంది. మంత్రిని అరెస్టు చేసి జైల్లో పెట్టాలి' అని తన సూసైడ్ నోట్‌లో అయ్యప్పన్ పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# జీవ ఆయుధాలను ఎదుర్కొనేందుకు సైన్యం సన్నద్ధంగా ఉండాలి


**న్యూ ఢిల్లీ :** మానవులు సృష్టించిన జీవ ఆయుధాల వల్ల భవిష్యత్తులో సహజంగా లేదా ప్రమాదవశాత్తు ముప్పు పెరగొచ్చని భారతదేశ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. అణ్వాయుధాల నుంచి వెలువడే రేడియో కాలుష్యంతోనూ గండం పొంచి ఉండొచ్చన్నారు. కరోనా (కొవిడ్) మహమ్మారిని ఎదుర్కొనే క్రమంలో యావత్ ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొందని ఆయన గుర్తు చేశారు. ఫ్యూచర్‌లో జీవ ఆయుధాల ముప్పును, అణ్వాయుధాల రేడియో కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు భారత సైనిక దళాలు రక్షణపరమైన సన్నద్ధతతో ఉండాలని పిలుపునిచ్చారు. మిలిటరీ నర్సింగ్ సర్వీస్ శత వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం దిల్లీలోని మానిక్‌షా సెంటర్‌లో నిర్వహించిన శాస్త్రీయ చర్చా కార్యక్రమంలో అనిల్ చౌహాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.అణ్వస్త్రాలకూ వెరువని భారత్‌ను సిద్ధం చేద్దాం"జీవ ఆయుధాలతో దాడి జరిగినప్పుడు, అణ్వాయుధాల నుంచి రేడియో కాలుష్యం వ్యాపించినప్పుడు ఎలా స్పందించాలి ఆ రెండు రకాల ముప్పులను ఎదుర్కోవాలి వాటి వల్ల ఇన్ఫెక్షన్ బారినపడే వారికి ఎలాంటి ప్రాథమిక చికిత్స, అత్యవసర చికిత్స అందించాలి అనే సమాచారంతో నిర్దిష్టమైన చికిత్సా విధానాలను మనం ఇప్పుడే సిద్ధం చేసుకోవాలి. ఆ చికిత్సా పద్ధతులు కొంత భిన్నంగా ఉంటాయి. భవిష్యత్ అవసరాల కోసం భారత సేనలు ఇప్పటి నుంచే రెడీ అయి ఉండాలి. గతంలో ప్రధాని మోదీ చెప్పినట్టుగా అణ్వస్త్రాలకూ వెరువని భారత్‌ను సిద్ధం చేయాలి. అణ్వాయుధాల నుంచి వెలువడే రేడియోలాజికల్ కాలుష్య బాధితులకు చికిత్స ఇచ్చే



పద్ధతులపైనా వైద్యులు, నర్సులకు తగిన ట్రైనింగ్ ఇవ్వాలి" అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు.'వైద్యులు, నర్సులకు తగిన శిక్షణ అందించాలి' "ఆపరేషన్ సిందూర్ ముగిసిన తర్వాత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక విషయాన్ని క్లియర్‌గా చెప్పారు. న్యూక్లియర్ బెదిరింపులకు భారత్ భయపడదని ఆయన తేల్చి చెప్పారు. అణ్వస్త్రాల వినియోగం అనేది దాదాపు అసాధ్యం. కానీ వాటితో ఒకవేళ దాడి జరిగితే ఎదుర్కొనేందుకు సైన్యం సన్నద్ధంగా ఉండటం మంచిది. ఇది భద్రతాపరంగా ముందుచూపుతో తీసుకునే జాగ్రత్త చర్య. అణ్వాయుధాల వల్ల రేడియోలాజికల్ కాలుష్యం అలుముకుంటే, బాధితులకు ఎలాంటి చికిత్స అందించాలనే దానిపై వైద్యులు, నర్సులకు తగిన శిక్షణ అందించాలి. ఈవిధమైన ముందస్తు సన్నద్ధత ద్వారానే అణ్వస్త్ర బెదిరింపులకు వెరవకుండా ముందుకు సాగే అవకాశం కలుగుతుంది.''ఽ అనిల్ చౌహాన్, సీడీఎస్ జనరల్మిలిటరీ నర్సింగ్ సర్వీస్ 100 ఏళ్ల ప్రస్థానం'ఎన్నో క్లిష్ట సమయాల్లో మిలిటరీ నర్సింగ్ సర్వీస్‌లోని నర్సులు అంకితభావంతో విధులను నిర్వర్తించారు. 1926లో ఏర్పాటైన భారతదేశ మిలిటరీ నర్సింగ్ సర్వీస్, 100 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకోవడం చాలా గొప్ప విషయం. భారత సాయుధ దళాల నుంచి విడదీయలేని భాగంగా అది మారిపోయింది. యుద్ధ క్షేత్రాలు, సైనిక ఆస్పత్రులు, మానవతా మిషన్లు ఇలా ఎక్కడైనా సరే ఈ సర్వీస్‌లోని నర్సులు అందించిన సేవలు అనన్య సామాన్యం. వారి మానసిక, ఉద్వేగ సంబంధ ఆరోగ్యం దేశ సైన్యానికి చాలా ముఖ్యమైంది. భారత సైన్యంలోని విభిన్న విభాగాలను, దళాలను ఏకం చేస్తున్న ఏకైక విభాగం మిలిటరీ నర్సింగ్ సర్వీస్. ఈ సర్వీస్‌లోని సిబ్బంది తరుచుగా ఆర్మీ, నేవీ, వాయుసేనలకు బదిలీ అవుతుంటారు. భారత త్రివిధ దళాల్లో ఏకత్వాన్ని మరింత బలోపేతం దిశగా మనం అడుగులు వేయాలి' అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.

# 26/11 దాడుల తర్వాత పాక్‌తో యుద్ధం వద్దని చెప్పిన ఆమెరికా

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 26/11 ముంబై ఉగ్రదాడులపై కేంద్ర హోం శాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కీలక సమాచారాన్ని వెల్లడించారు. ముంబై దాడుల అనంతరం తాను కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు తీసుకోవడం నుంచి పాక్‌పై ప్రతిదాడికి అడ్డుపడిన పరిస్థితులను ఆయన ఒక ఇంటర్వ్యూలో వివరించారు. ముంబై ఉగ్రదాడుల అనంతరం పాకిస్థాన్‌పై సైనిక చర్యకు ఆలోచించినప్పటికీ అంతర్జాతీయ ఒత్తిడులు, ముఖ్యంగా అమెరికా నుంచి వచ్చిన ఒత్తిళ్ల కారణంగా ఆ నిర్ణయం నిలిచిపోయిందని చెప్పారు. అప్పట్లో పాకిస్థాన్‌పై దాడి చేయాలని తన మనసులో ఉందని, అయితే సైనిక చర్యకు దిగరాదని యూపీఏ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.యుద్ధం వద్దన్న అంతర్జాతీయ సమాజంముంబై ఉగ్రదాడుల్లో 175 మంది ప్రాణాలు కోల్పోయిన కొద్ది రోజులకే కేంద్ర హోం మంత్రిగా పి.చిదంబరం బాధ్యతలు చేపట్టారు. అప్పుడు ప్రపంచం అంతా యుద్ధం ప్రారంభించవద్దని చెప్పడానికి ఢిల్లీకి వస్తోందని, నాటి అమెరికా విదేశాంగ కార్యదర్శి కండోలిజా రైస్ ప్రత్యేకంగా తనను, ప్రధానిని కలిసేందుకు ఢిల్లీకి వచ్చారని చెప్పారు.



యుద్ధంపై ముందుకు వెళ్లొద్దని తమను కోరారని వెల్లడించారు. పాకిస్థాన్‌కు బదులు చెప్పాలని తన మనసులో ఉందని, దీనిపై ప్రధానమంత్రి, ఇతర ముఖ్య వ్యక్తులతో చర్చించానని చెప్పారు. అయితే భౌతికంగా కాకుండా దౌత్యమార్గాలను ఉపయోగించాలని చివరికి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.బీజేపీ స్పందనచిదంబరం వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందించారు. ముంబై దాడుల అనంతరం హోం మంత్రి భాధ్యతలు తీసుకునేందుకు తొలుత చిదంబరం నిరాకరించారని, పాకిస్థాన్‌పై మిలటరీ చర్యను ఆయన కోరుకున్నప్పటికీ ఆయనపై ఇతరులు విజయం సాధించారని అన్నారు. పాక్‌పై ప్రతీకార చర్యలను కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ అడ్డుకున్నారా, ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అడ్డుకున్నారా అని ఆయన ప్రశ్నించారు. యూపీఏ ప్రభుత్వంపై కండోలిజా రైస్ ప్రభావం ఉన్నట్టు కనిపిస్తోందన్నారు.2008 నవంబర్ 8న ఏంజరి గిందంటే.2008 నవంబర్ 8న ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబా కు చెందిన 10 మంది పాక్ ఉగ్రవాదులు ముంబైలోని పలు కీలక ప్రాంతాల్లో ఏకకాలంగా దాడులకు దిగారు. ఛత్రపతి శివా జీ మహరాజ్ రైల్వే స్టేషన్, ఒబెరాయ్ ట్రిడెంట్, తాజ్ మహల్ ప్యాలెస్ అండ్ టవర్ హోటల్, కామా ఆసుపత్రి, నారిమన్ హౌస్‌లపై విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 175 మంది ప్రాణాలు కోల్పోగా, 308 మంది గాయపడ్డారు. లష్కరే ఉగ్రవాది అజ్మల్ ముంబై పోలీసులకు పట్టుబడగా, 2012లో అతన్ని ఉరితీశారు.

# కరూర్ దుర్ఘటనలో తప్పులున్నాయి

**- కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం**

**చెన్నై:** కరూర్ దుర్ఘటనలో అన్నివైపులా తప్పులు జరిగాయని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్రమాజీ ఆర్థికమంత్రి పి.చిదంబరం అభిప్రాయపడ్డారు.శనివారం సాయం త్రం కరూర్‌లో తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ పర్యటనలో ఊహించని విధంగా జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతిచెందగా, మరో 50 మందికి పైగా గాయపడ్డారు. కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించిన విజయ్ సభలో జరిగిన ఈ దుర్ఘటనపై స్పందించిన కాంగ్రెస్ నేత చిదంబరం సోమవారం తన ఎక్స్‌పేజీలో ఈ మేరకు పోస్టు చేశారు.కరూర్‌దుర్ఘటనలో 17 మంది పురుషులు, 15 మంది మహిళలు, 9 మంది చిన్నారులు మృతిచెందడం, మరికొంత మంది గాయపడడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దైవాన్ని ప్రార్థిస్తున్నానన్నారు. సోషల్ మీడియాలో ప్రసారమైన కథనాలు చూసిన అనంతరం కరూర్‌లో అన్ని వైపులా తప్పులున్నట్లు తనకు




స్పష్టమవుతోందన్నారు.ఈ అభిప్రాయాన్నే తమిళనాడు ప్రభుత్వ కార్యదర్శికి ఫోన్ చేసి కొన్ని సలహాలిచ్చానని, వాటిని పరిశీలించి నిర్ణయంతీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కరూర్ వ్యవహారంలో ప్రభుత్వ ఆచితూచి అడుగులు వేయాలని రాజకీయ పార్టీలు నిబంధనలకు లోబడి బహిరంగ సభలు,



ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని చిదంబరం సూచించారు.

# పాకిస్తాన్‌లో హిందూ పండుగలు ఇలా చేస్తారా

**పాకిస్తాన్:** పాకిస్తాన్‌కు సంబంధించిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంటాయి. అయితే పాక్‌లో హిందూ పండుగలకు సంబంధించిన వీడియోలు నెటిజన్లను తెగ ఆకట్టుకుంటుంటాయి. పాక్‌లో హిందూ పండుగలు జరగవేమో అని చాలా మంది అనుకుంటారు. కానీ అక్కడ ఉండే హిందువులు.. ప్రతి పండుగను ఘనంగా జరుపుకొంటారనే విషయం ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యే వీడియోల ద్వారా అంతా కళ్లారా చూస్తున్నారు. పాకిస్తాన్‌లో వినాయక చవితి ఉత్సవాలు, ఊరేగింపు తదితరాలకు సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా, ఇలాంటి పాక్‌లో దసరా ఉత్సవాలకు సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది.సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. పాకిస్తాన్ కరాచీలోని నారాయణ్‌పురా ప్రాంతంలో ఈ ఉత్సవాలు జరిగినట్లు తెలుస్తోంది. దసరా ఉత్సవాలు మన దేశంలో మాత్రమే చేసుకుంటారని అంతా అనుకుంటూ ఉంటారు. కానీ మన బద్ధ శత్రువైన పాకిస్తాన్‌లోకూడా దసరా ఉత్సవాలను ఘనంగా



చేసుకుంటారనే విషయం.. తాజాగా వైరల్ అవుతున్న వీడియో స్పష్టం చేస్తోంది. నారాయణ్‌పురాలో గుజరాతీలు ఎక్కువగా ఉండడంతో ప్రతి ఏడాదీ హిందూ పండుగనలు ఘనంగా నిర్వహిస్తుంటారు.ఈ వీడియోలో దసరా సందర్భంగా పాకిస్తాన్‌లో ప్రత్యేక వేదిక తయారు చేసి, అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. అలాగే శివుడు, గణపతి తదితర దేవుళ్ల వేషధారణలో కొందరు భక్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మరోవైపు డీజే లైట్ల వెలుతురులో మహిళలు, యువతులు డాన్సులు చేస్తూ సంది చేశారు. ఈ ఉత్సవాలను భక్తులు అధిక సంఖ్యలో హాజరవడం.. అక్కడ హిందూ జనాభాను గుర్తు చేస్తోంది.ఇలా పాకిస్తాన్‌లో కూడా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. 'వావ్.. చాలా అద్భుతంగా ఉంది'.. అంటూ కొందరు, 'భాతరదేశంలో కంటే పాక్‌లో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి'.. అంటూ మరికొందరు, వివిధ రకాల ఎమోజీలతో ఇంకొందరు కామెంట్లు చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం 50 వేలకు పైగా లైక్‌లు, 9.76 లక్షలకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

# ఢిల్లీలో భారీ వర్షం, ట్రాఫిక్ ఇబ్బందులు విమాన సర్వీసులపై ప్రభావం

**ఢిల్లీ :**దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో మంగళవారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఈ వర్షం ఉక్కపోత నుంచి కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, పండుగ సీజన్‌లో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు, విమాన సేవల్లో అంతరాయం వంటి సమస్యలను తెచ్చిపెట్టింది. ఢిల్లీతో పాటు నోయిడా, గాజియాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసింది. గాలులతో కూడిన ఈ



వర్షం రాజధానిలో ఒక్కసారిగా వాతావరణాన్ని చల్లబరిచింది.వాతావరణ సూచన ఏంటిభారత వాతావరణ శాఖ () సూచనల ప్రకారం ఢిల్లీ ఈ రోజంతా తేలికపాటి వర్షం కొనసాగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఢిల్లీ, గురుగ్రామ్‌లో మధ్యాహ్నం 2:55 వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా, నోయిడా, గాజియాబాద్‌లో ఎల్లో అలర్ట్ అమల్లో ఉంది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

# పోలీసులా మజాకా మాకే బిల్లు ఇస్తావా అంటూ

**బెంగళూరు:** భోజనం చేశాం.. అయితే మాకే బిల్లు ఇస్తావా..అంటూ పోలీసులు ఓ మాజీ సైనికుడిపై విరుచుకు పడ్డారు. ధారవాడలో హోటల్ నిర్వహిస్తున్న మాజీ సైనికుడిని పోలీసులు చితకబాదిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆదివారం రాత్రి 11గంటలకు సప్తపుర లే అవుట్ వివేకానంద సర్కిల్‌లో పోలీసులు భోజనం చేసేందుకు వెళ్లారు. ఏఎస్సై, నలుగురు కానిస్టేబుళ్లు భోజనం



ముగించారు. బిల్లు ఇచ్చేందుకు వెళ్లగా పోలీసులు మాకే బిల్లు ఇస్తావా...? ఇంతరాత్రి దాకా ఎందుకు హోటల్ పెట్టావు..? అంటూ గొడవ చేశారు.భోజనం చేసినందుకే బిల్లు అడుగుతున్నా అని మాజీ సైనికుడు రామప్ప నిప్పాణి వాదించగా మరింత ఆగ్రహంతో ఏఎస్సైతోపాటు పోలీసులు ఒక్కసారిగా హెల్మెట్‌తోపాటు లాఠీలతో చితకబాదారు. మెస్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. తీవ్రగాయాలపాలైన రామప్ప నిప్పాణి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ధారవాడ జిల్లా ఉక్కలి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు రామప్ప నిప్పాణి హోటల్ నిర్వహిస్తున్నారు.కొంతకాలంగా భార్యతోకలసి సైనిక్ మెస్ అండ్ హోటల్ పేరిట వ్యాపారమే జీవనంగా కొనసాగిస్తున్నారు. ఇదే విషయమై ఆయన భార్య మీడియాతో మాట్లాడుతూ తన భర్తను తన ఎదురుగానే ఐదుగురు పోలీసులు కలసి తీవ్రంగా కొట్టారన్నారు. తనను నోటికి వచ్చినట్టు దూషించి అవమానం చేశారన్నారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకున్నారు. ధారవాడ ఉపనగర్‌కు చెందిన పోలీసులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# విజయ్ మల్హోత్రాకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నివాళి



**ఢిల్లీ :**బీజేపీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీ విజయ్ కుమార్ మల్హోత్రా మృతికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సంతాపం తెలియజేశారు. మంగళవారం మధ్యాహ్నం మల్హోత్రా నివాసానికి వెళ్లి, ఆయన పార్థివదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు.94 ఏండ్ల విజయ్ మల్హోత్రా గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు బీజేపీ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేస్తున్నారు. విజయ్ కుమార్ మల్హోత్రా.. ఐదుసార్లు ఎంపీగా, రెండుసార్లు ఢిల్లీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఢిల్లీ లో పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారురెండుసార్లు ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా కూడా ఆయన పనిచేశారు. మల్హోత్ర మృతికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ కోసం మల్హోత్ర చేసిన సేవలను పలువురు గుర్తుచేసుకున్నారు.

# ఆ స్వామిజీ ఫోన్‌లో అమ్మాయిల ప్రొఫైల్ పిక్స్, చాటింగ్ స్క్రీన్‌షాట్స్

**న్యూఢిల్లీ:** ప్రైవేటు కాలేజీ విద్యార్థినిలను వేధించిన కేసులో చైతన్యానంద సరస్వతిస్వామీజీని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. 17 మంది అమ్మాయిలను లైంగికంగా వేధించినట్లు ఆ బాబాపై ఆరోపణలు ఉన్నాయి. 62 ఏళ్ల సరస్వతీ స్వామిజీ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పలువురు అమ్మాయిలతో అతను ఛాటింగ్ చేసినట్లు ఆ ఫోన్‌లో ఉన్నది. తప్పుడు వాగ్ధానాలు చేస్తూ ఆ అమ్మాయిలను లోబర్చుకునే ప్రయత్నం చేసినట్లు ఆ మెసేజ్‌ల ద్వారా



తెలుస్తోంది.స్వామిజీ ఫోన్‌లో ఆడవాళ్లకు చెందిన చాలా ఫోటోలు ఉన్నాయి. అనేక మంది మహిళల డీపీ పిక్స్‌కు చెందిన స్క్రీన్‌షాట్స్ కూడా ఉన్నాయని పోలీసులు చెప్పారు. ఓ ప్రముఖ ఆశ్రమానికి చెందిన కాలేజీలో డైరెక్టర్‌గా ఉంటున్న ఆ స్వామిజీ అక్కడ చదువుకుంటున్న అమ్మాయిలను వేధించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే సరస్వతీ స్వామిజీ విచారణకు సహకరించడం లేదని, దర్యాప్తుదారుల్ని తప్పుదోవ పట్టిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.ఆ స్వామిజీతో కలిసి పనిచేసిన ఇద్దరు మహిళా ఉద్యోగులను కూడా పోలీసులు విచారిస్తున్నారు. సోమవారం విచారణలో భాగంగా ఆయన్ను క్యాంపస్‌కు తీసుకెళ్లారు. కొన్ని రోజులుగా పరారీలో ఉన్న ఆ స్వామిజీని ఆగ్రాలోని ఓ హోటల్‌లో అదుపులోకి తీసుకున్నారు.

# ఆదిత్య వింటేజ్ నిర్మాణాలపై ఎంపీ రఘునందన్ ఫైర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** నర్సింగ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డును మింగి ఆదిత్య వింటేజ్ భారీ భవనం నిర్మిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఫైర్ అయ్యారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అడ్డగోలుగా ఆదిత్య వింటేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని.. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతి వచ్చిందని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం జరుగుతోందన్నారు. ఎవరి ప్రమేయంతో ఈ నిర్మాణాలు చేస్తున్నారని నిలదీశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాపీ పంపుతానని ఎంపీ చెప్పారు. పేదోడి ఇండ్లను అడ్డగోలుగా కూలగొడుతున్నారని. పెద్దలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే ఈ నిర్మాణాన్ని ఆపాలన్నారు. నిర్మాణం ఆపకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. హెచ్ఎమ్‌డీఏ అధికారులే కేసులు వేస్తారని.. మళ్లీ వారే అనుమతి ఇస్తారని విమర్శించారు. ఈ నిర్మాణ అనుమతులలో సీఎం రేవంత్ రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారా.. డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క ఇన్వాల్వ్ అయ్యారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, హద్దులు తొలగించారని క్రిమినల్ కేసులు నమోదు చేశారని.. ఈ నిర్మాణంలో సూట్ కేసులు అందుకుంటున్న మం త్రులు ఎవరో సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. 'టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నీతి వాఖ్యలు చెబుతుం టారు. అందుకే ఆయనకు చెబుతున్నాను. మం త్రుల మీద చర్యలు తీసుకోమని ఏఐసీసీకి లేఖ రాయండి' అంటూ హితవుపలికారు. వంద శాతం అవినీతి జరిగిందని. అక్రమ నిర్మాణం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# గ్యారంటీలకు టాటా చెప్పిండు లంకె బిందెలకు వేట పట్టిండు.



**సిద్దిపేట :** తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. రేపు సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలి. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది. రైతుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదు. పెద్ద పెద్ద రైతులకు మాత్రమే కేసీఆర్ రైతు బంధు ఇస్తున్నారు అని అన్నీ అబద్దాలే అన్నాడు. మరి ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడు. రాష్ట్రంలో సీలింగ్ ఉంది. 54 ఎకరాల కంటే ఎవరికీ ఎక్కువ భూమి ఉండదు. 25 ఎకరాల మీద ఎంతమందికి తెలంగాణలో భూమి ఉంది అని లెక్క తీస్తే మూడు శాతం మాత్రమే ఉన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది అని హరీశ్‌రావు అన్నారు. 30 క్యాబినెట్‌లైనా 6 గ్యారంటీలకు చట్టబద్ధత లేదు200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలి. అంతా మోసం. గాంధీల మాట చెప్పి సంతకాలు పెట్టి బాండ్ పేపర్ రాసిచ్చి ఇంటింటికి పంచిర్రు. ఒక దిక్కు రేవంత్ రెడ్డి సంతకం, మరోదిక్కు భట్టి విక్రమార్క సంతకం పెట్టి గ్యారంటీ పేపర్లు పంచిర్రు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందిఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగుతారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేడని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుంది అని హరీశ్‌రావు తెలిపారు. ఊరుకో మద్యం దుకాణం పెడతాడటయూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డి. కేసీఆర్ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష పెట్టి రిజల్ట్ ఇస్తే కాగితాలు పంచి నీ ఖాతాలో వేసుకున్నావు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు. నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్‌లో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ కేలండర్ అయింది. 2,00,000 ఉద్యోగాలు భర్తీ లేకుండా పోయినాయి అని హరీశ్‌రావు మండిపడ్డారు

# అబ్దుల్లాపూర్ మెట్‌లో రూ. 6 కోట్ల గంజాయి పట్టివేత



**హైదరాబాద్:** మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టిన వాటిని పూర్తిగా.. అరికట్టలేకపోతోంది. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస్తూ. భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకా రమవుతుంది. ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న మాదకద్రవ్యాల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ టీమ్ పోలీసులు ఇతర అధికారుల సహకారంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ.. మాదకద్రవ్యాల రవాణాను చాల వరకు అడ్డుకున్నారని చెప్పవచ్చు. ఈ మేరకు ఈగల్ టీమ్ చేపట్టిన దాడుల్లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. కాగా, తాజాగా మరోసారి నగరంలో భారీగా గంజాయి పట్టిబడింది. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీ మొత్తంలో గంజాయి పట్టుకున్నట్లు %వాూ% రాచకొండ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీగా గంజాయిను పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తుండగా అబ్దుల్లాపూర్ మెట్టు, కొత్తగూడ వద్ద తనిఖీ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. దుండగులు అతి తెలివితో.. వ్యానులో సిమెంట్ బ్యాగుల చాటున గంజాయి దాచినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా.. ను తనిఖీ చేయగా.. ఆ సిమెంట్ బ్యాగుల మధ్య 1210 కిలోల గంజాయిను గుర్తించినట్లు పేర్కొన్నారు. గంజాయి విలువ సుమారుగా రూ. 6 కోట్లుగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# బీఆర్ఎస్‌లోకి కారాజీపేట కాంగ్రెస్ నాయకులు

**- 300 మంది చేరిక**

**- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన గొంగిడి సునీత, గొంగిడి మహేందర్‌రెడ్డి**



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 30 :** బీఆర్ఎస్ పార్టీలోకి యాదగిరిగుట్ట పట్టణంలో భారీ చేరికలు జరిగాయి. ఆలేరు మండలం కారాజీపేట గ్రామానికి చెందిన ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ బెంజారం రవి గౌడ్, మాజీ సర్పంచ్ బెంజారం రజిని, కాంగ్రెస్ నాయకులు చిలుకు రేణుక, దిలుకు వెంకటేశ్, నిరోశా, పుట్టల స్వామి, గణేశ్, బాలరాజు, అంజయ్య, పెండ్యాల ప్రకృతిరాజుతో పాటు 300 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత, ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. ఓటుతో రేవంత్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి క్రరు కాల్చి వాత పెట్టి సమయం ఆసన్నమైందన్నారు. ఎక్కడికి వెళ్లినా ఏ ఒక్క హామీ నెరవేరలేదని ప్రజలు బాదతో ఉన్నట్లు చెప్పారు. సకాలంలో విద్యుత్ రావడం లేదు, రైతుబంధు లేదు.. ఆసరా పెన్షన్ల పెంపు లేదు.. కల్యాణలక్ష్మీకి తులం బంగారం లేదు.. నిరుద్యోగ భృతి లేదు.. విద్యార్థినులకు స్కూటీలు రాలేదు. ఇలా అన్ని హామీల అమలులో రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. పదేళ్ల పాలనలో దసరా పండుగ వస్తే బతుకమ్మ చీరెలను అందజేశాం. రెండేళ్ల కాలంలో ఒక చీరను సైతం ఇవ్వలేని అసమర్థ పాలనను రేవంత్‌రెడ్డి సాగిస్తున్నట్లు దుయ్యబట్టారు. జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులుగా బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తే గెలుపు ఖాయమన్నట్టుగా వాతావరణం నెలకొన్నదన్నారు. సర్వేలన్నీ బీఆర్ఎస్ కే జై కొడుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు మహిళలు, వృద్ధులు, రైతులకు ప్రభుత్వం బాకీ పడిందని, త్వరలో బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వ బాకీ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటుతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధం కావాలన్నారు. త్వరలో మరిన్ని చేరికలుఎన్డీసీసీబీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకి అర్ధగా ఉంటూ వస్తోందన్నారు. ఇప్పటికే కారాజీపేట గ్రామంలో దాదాపుగా కాంగ్రెస్ ఖాళీ అయ్యనట్టేనని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయం సమీపిస్తున్న సందర్భంగా మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, ఆలేరు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, పార్టీ సెక్రటరి జనరల్ రచ్చ రాంనర్సయ్య, కారాజీపేట బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బంద మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆశయ్య, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్, మాజీ ఉప సర్పంచ్ కంది మహేందర్, నాయకులు అశోక్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శనిగరం రవి, కదాల బాలయ్య, రచ్చ కావ్య, సిద్దేశ్వర్, పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3.98 లక్షలు



హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి త్వరలోనే ఉప ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక నిర్వహణకు ఎన్నికల అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధించి తుది ఓటర్ల జాబితాను ఎన్నికల అధికారులు మంగళవారం మధ్యాహ్నం విడుదల చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,98,982 మంది కాగా, ఇందులో పురుష ఓటర్లు 2,07,367 మంది, మహిళా ఓటర్లు 1,91,590 మంది, ట్రాన్స్‌జెండర్లు 25 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. గత ఎన్నికలతో పోల్చితే ఈ నియోజకవర్గంలో 1.61 శాతం మంది ఓటర్లు పెరిగారు. ఇక 80 ఏండ్ల వయసు పైబడిన వారిలో పురుష ఓటర్లు 3,280 మంది, మహిళా ఓటర్లు 2,772 మంది ఉన్నారు. 18 నుంచి 19 ఏండ్ల వయసున్న వారు 6,106 మంది ఓటర్లు ఉన్నారు. దివ్యాంగ ఓటర్లు 1,891 మంది ఉన్నారు. ఇందులో చూపులేని వారు 519, శారీరక వైకల్యం ఉన్న వారు 667, వినికిడి లోపం ఉన్న వారు 311, ఇతర వైకల్యం ఉన్నవారు 722 మంది ఉన్నారు. ఎన్నారై ఓటర్లు వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 139 లోకేషన్లలో 407 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 2వ తేదీన విడుదల చేసిన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉండగా.. సవరణల అనంతరం కొత్తగా 6,976 మంది ఓటర్లు చేరగా..తొలగించబడ్డారు.

# అక్టోబర్ 2వ తేదీన మద్యం, మాంసం ప్రియులకు షాకింగ్ న్యూస్





**హైదరాబాద్, సెప్టెంబరు30 :** మద్యం, మాంసం ప్రియులకు షాకింగ్ న్యూస్. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు (బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ . మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్‌ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదమహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్‌ఎంసీ యాక్ట్ 1955లోని 533 ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్‌ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో అయోమయంలో పడ్డారు మాంసం విక్రయదారులు. మద్యం షాపులు బంద్. మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

# శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పూజలు




**చిలిపిచెడ్, సెప్టెంబర్ 30 :** చిలిపిచెడ్ మండలం చిట్కుల్ గ్రామ శివారులో మంజీరా నది ఒడ్డున ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయినటువంటి శ్రీ చాముండేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో తొమ్మిదో రోజు మంగళవారం నాడు దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా వేద పండితులు ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి కృపతో తెలంగాణ రాష్ట్ర, నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు అందరూ పాడి పంటలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం భారీ వర్షాల వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు చాలా నష్టపోయారని ఇప్పటికైనా అమ్మవారి దయతో వర్షాలు తగ్గి రైతులకు నష్టాలు వాటిల్లకుండా చూడాలని శ్రీ చాముండేశ్వరి అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో చిలిపిచెడ్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్, గోపాల్ రెడ్డి, సయ్యద్ హుస్సేన్, ఎల్లం, ప్రవీణ్, నరసింహారెడ్డి, కిషన్ రెడ్డి, రాకేష్ నాయక్, ఆయా గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి ఒక న్యాయం. మాజీ ఆర్మీ జవాన్‌కు మరో న్యాయమా



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుల అక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నందుకు కాంగ్రెస్ నాయకులు, పోలీసులు కలిసి తనను అనేక రకాలుగా వేధిస్తున్నారంటూ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం మండల అధ్యక్షుడు బానోత్ రవి (ఆర్మీ రవి) సోమవారం ఆత్మహత్యకు యత్నించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఒక న్యాయం, పేద గిరిజన బిడ్డలకు మరో న్యాయమా? చట్టం చెబుతున్నది ఇదేనా అని తెలంగాణ పోలీసులను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు. మాజీ ఆర్మీ జవాను బానోత్ రవి ఖమ్మంలో పోలీసు కమిషనర్ ఆఫీసు ముందు ఆత్మహత్యాయత్నం చేసి ఇప్పటికి దాదాపుగా 24 గంటలు అవుతున్నది. బాధితుడు ప్రైవేటు ఆసుపత్రిలో చావుతో పోరాడుతున్నాడు. ఇంత వరకు ఎఫ్ఐఆర్ దాఖలు కాలేదు. ఎందుకని అడిగితే ఇంతవరకు బాధితుడు చికిత్స పొందుతున్న ఆసుపత్రి నుండి మెడికో లీగల్ సర్టిఫికెట్‌కు సంబంధించి ఇంటిమేషన్ రాలేదంట. రాకపోతే మీరే తీసుకొని సుమోటో కేసు చేయవచ్చు కదా? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. బానోత్ రవి సూసైడ్ ప్రయత్నమే ఒక కట్టుకథ అని పోలీసు అధికారులు కట్టుకథలు అల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఫిర్యాదులో పొంగులేటి పేరు లేకుండా ఇవ్వమంటున్నారంట. రేపు హాస్పిటల్ రికార్డులు కూడా తారుమారు అవుతాయి. బానోత్ రవి మీద ఉల్టా కేసు పెట్టినా ఆశ్చర్య పోనవసరం లేదు. ఎందుకంటే మంత్రి పొంగులేటి గారిని రక్షించాలి కదా! మన హోం మంత్రి రేవంత్ రెడ్డి గారు ఎక్కడ..? ఇదే అదునుగా మంత్రి గారితో బేరసారాలు జరుపుతున్నారా? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. తెలంగాణ డీజీపీ గారు.. మీకు డీజీపీగా ఇది చివరి రోజు.. మరణ వాంగ్మూలం ఆధారంగా ఎఫ్ఐఆర్ ఇష్యూ చేసి ఒక్క గిరిజన కుటుంబానికి న్యాయం చేసి గద్దె దిగండి. పేద వర్గాలు గుర్తు పెట్టుకుంటారు అని డీజీపీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# జూబ్లీహిల్స్ తుది ఓటరు జాబితా విడుదల



**జూబ్లీహిల్స్,సెప్టెంబర్30 :** జూబ్లీహిల్స్ తుది ఓటరు జాబితాను మంగళవారం యూసుఫ్‌గూడలోని జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, 19 వ సర్కిల్ డీసీ జీ.రజనీకాంత్ రెడ్డి విడుదల చేశారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో ఏఈఆర్‌ఓలు ఏసీపీ ప్రసీద, ఏఎంసీలు కమల్, బాల్‌రాజ్, తహశీల్దార్ ప్రేమ్ కుమార్‌తో కలిసి స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా సిద్ధం చేసిన ఫొటో ఓటరు జాబితాను అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పి.వినోద్ కుమార్, బీజేపీ నుంచి సుప్రియ గౌడ్, సీపీఎం నుంచి టి.శేశగిరిరావు, ఎంఐఎం నుంచి నసీర్, టీడీపీ నుంచి ఎన్.బాల్‌రాజ్, కాంగ్రెస్ నుంచి జి.దేవేందర్, బీఎస్పీ నుంచి ఎ.వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# ఆదివాసీల అస్తిత్వ సమస్య !



రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్ధిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ధి కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ ్లగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క -సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి.

# హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు

## డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు

**వాషింగ్టన్,సెప్టెంబర్30:** హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ డర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు. హెచ్-1బీ వీసా ల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హావార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ ప్రక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసా పై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు



దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. నుంచి ఈ పక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చు కోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్‌స్టలెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.




# రైతు ప్రాణం తీసిన కోతులు

**రాజన్నసిరిసిల్ల:** ఇంటిపై ఉన్న కోతులను తరిమి క్రమంలో ఓ రైతు కిందపడి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేటలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సుద్దాల గ్రామానికి చెందిన బొడ్డు రాజయ్య(60) అనే వ్యక్తి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇంటిపైకి కోతులు రావడంతో వాటిని వెళ్లగొడుతుండగా అవి ఆయన పైకి దూసకరావడంతో కిందపడిపోయాడు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందాడని పరీక్షిం చిన వైద్యులు తెలిపారు. సద్దుల బతుకమ్మ రోజు రైతు చనిపోవడ ంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయారు.

# సమ్మిళిత సమతా సమాజ స్వాప్నికులు

'ఈ సమావేశానికి ఒక యువకుడు అధ్యక్షత వహిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది' అని సునీతాతాయి అన్నారు. పూణేలో సమాజ్‌వాది ఏక్‌జుతాత సమ్మేళన్‌లో ఒక సమావేశానికి అధ్యక్షత వహించేందుకు అవినాష్ పాటిల్‌ను ఆహ్వానిస్తూ ఆమె అన్న మాటలవి. 'నాకు ఇప్పుడు 55 సంవత్సరాలు. నేను ఎలా యువకుడిని అవుతాను' అంటూ అవినాష్ విస్మయ పడ్డారు. 'సోషలిస్టులు ఎవరైనాసరే అరవై సంవత్సరాల వయసు లోపు వారు యువకులే, అదే గాంధేయవాదులు అయితే 75 ఏళ్ల వరకు వారు యువకులే సుమా' అని నేను చమత్కరించాను. ఇదలా ఉంచితే భారతదేశంలో సోషలిస్టు ఉద్యమానికి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూణేలో జరిగిన సమ్మేళన్‌లో దేశం నలుమూలల నుంచి వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.నా చమత్కారపూరిత వ్యాఖ్య ఒక బాధాకరమైన సత్యాన్ని కప్పిపుచ్చింది. భారతీయ సోషలిస్టు ఉద్యమ వారసత్వం క్షీణించి పోతోంది. వర్తమాన భారతదేశంలో మనకు ఆ స్ఫూర్తిదాయక భావజాలం అవసరం అమితంగా ఉన్నది. హిందీ భాషా రాష్ట్రాలలో విద్వేష రాజకీయాలను సమర్థంగా సవాల్ చేసిన ఆ రాజకీయ భావజాల చైతన్యం తగ్గిపోయింది. నకిలీ జాతీయవాదాన్ని చీల్చి చెండాడేందుకు అవసరమైన మేధా అస్త్రాలు నేటి యువ ప్రతిఘటనకారులకు అందుబాటులో లేకుండా పోయాయి. పాతకాలంలో తమ స్ఫూర్తిదాయక పోరాటాలను జ్ఞాపకం చేసుకుంటూ కాలం అంచున ఉన్న సోషలిస్టులకే కాదు, జాతికే ఇదొక పెద్ద విషాదం. పూరించుకోలేని




మహానష్టమది.మన జాతీయ జీవితంలో సోషలిస్టు ఉద్యమ చరిత్ర విస్మృతి అగాథాల్లోకి జారిపోయింది. భారతీయ సోషలిస్టుల గురించి ఎవరైనా ఒక యువకుడిని అడగండి. సమాధానం ఇవ్వలేక తెల్లమొహం వేస్తాడు. ఒక సోషలిస్టు, ఒక కమ్యూనిస్టు, అజ్ఞాత జీవితంలో ఉన్న ఒక మావోయిస్టు మధ్య ఉన్న తేడాలు ఏమిటో నేటి యువతలో ఎంత మందికి తెలుసు నవయువ భారతీయుల దృష్టిలో వారందరూ 'వామపక్షీయులే'. గడిచిన కాలం, సాగిపోయిన చరిత్ర అవశేషాలు మాత్రమే సుమా! మీరు ములాయం సింగ్ యాదవ్ గురించి వినే ఉంటారు. ఆయనేమీ ఆదర్శ సోషలిస్టు రాజకీయవేత్త కాకపోయినా జనప్రియ సోషలిస్టు నేతలలో ఒకరు. పాతకాలం పాత్రికేయులు కాంగ్రెస్ పాలకులపై నిత్యం నిప్పులు చెరిగే జార్జి ఫెర్నాండెజ్, విద్దూరంగా ప్రవర్తించే రాజ్ నారాయణ్‌ను గుర్తు చేసుకుంటారుగానీ కర్పూరీ ఠాకూర్, మధు లిమాయే, ఎస్ఎమ్ జోషీ, రబీ రే, మృణాల్ గోరే, కిషన్ పట్నాయక్‌ల గురించిన జ్ఞాపకాల ముద్ర వారి మనసుల నుంచి తొలగి పోయిందనే చెప్పాలి. సోషలిస్టు ఉద్యమ తొలి తరంలో బొంబాయి మేయర్‌గా విశేష పేరు ప్రఖ్యాతులు ఆర్జించిన యూసఫ్ మెహరాలీ, ఆధ్యాత్మిక సోషలిస్టు అచ్యుత్ పట్వర్ధన్‌లు బహుశా ఎవరి స్మృతిపథంలోనూ లేరేమో!లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌ను సోషలిస్టు ఉద్యమ నాయకుడుగా కాకుండా గాంధేయ సర్వోదయ నాయకుడుగానే నేటి తరం వారు జ్ఞాపకం చేసుకుంటున్నారు. హస్తకళల పునరుద్ధరణకు విశేష కృషి చేసిన ఉదాత్తురాలిగా కమలాదేవి ఛటోపాధ్యాయను, సోషలిస్టు మేధావి, బౌద్ధ పండితుడుగా ఆచార్య నరేంద్ర దేవ్‌ను గుర్తు చేసుకుంటున్నారు. సువిఖ్యాత మరాఠీ సాహిత్యవేత్తగా సానే గురూజీ, సాంఘిక సంస్కర్తగా బలేశ్వర్ దయాళ్‌ను జ్ఞాపకం చేసుకుంటున్నారు. ఓటీటీ సినిమా 'ఏ వతన్ మేరే వతన్' పుణ్యమా అంటూ సాహసోపేత స్వాతంత్ర్య యోధురాలుగా ఉషా మెహతా ఇప్పుడు అందరి స్మృతిపథంలో ఉన్నారు. గమనార్హమైన విషయమేమిటంటే వీరిలో ఏ ఒక్కరినీ సోషలిస్టు ఉద్యమ నేతగా జ్ఞాపకం చేసుకోవడం లేదు. రామ్ మనోహర్ లోహియాను ఒక సోషలిస్టుగా ప్రస్తావిస్తున్నారు. అయితే మండల్ పూర్వీకుడుగా మాత్రమే ఆ ప్రస్తావనలు ఉంటున్నాయి. మౌలిక సోషలిస్టు ఆలోచనాశీలిగా, నాయకుడుగా గుర్తు చేసుకోవడమనేది సకృత్తుగా జరుగుతోంది.విశిష్ట సోషలిస్టు ఉద్యమానికి మూలమైన కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ 1934లో భారత జాతీయ కాంగ్రెస్‌లో అంతర్భాగంగా ఏర్పాటయింది. రాజకీయ స్వాతంత్ర్యాన్ని సామాజిక, ఆర్థిక సమానత్వ భావనలతో అనుసంధానించడం ద్వారా వలసపాలన వ్యతిరేకోద్యమాన్ని విప్లవీకరించేందుకు సోషలిస్టు పార్టీ కృషి చేసింది. జేపీతో సహా పలువురు నాయకులు తొలుత మార్క్సిస్టు సిద్ధాంత అనుయాయులే అయినప్పటికీ కమ్యూనిస్టుల వలే కాకుండా కాంగ్రెస్ పార్టీలో అంతర్భాగంగా ఉంటూ జాతీయయోద్యమంలో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు.

# బతుకమ్మ బహుమతులు..



**రామచంద్రాపురం :** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి తాళ్ల నవనీత, రెండవ బహుమతి క్రాంతి రెడ్డి, మూడో బహుమతి విజయ రెడ్డికి అందజేశారు.

# కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థులకు శాశ్వత త్రాగు నీటి సమస్య పరిష్కారం


### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం సెప్టెంబర్ 30 :**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రోజు ఉదయం చిన్నమండెం కస్బాలో కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థులు అక్కడున్న ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని నూతన బోర్ వేయించి,బోరుకు నూతన మోటార్ బిగించి నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో నూతన బోరు వేసి మోటార్ బిగించి నేడు గ్రామానికి నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డెమ్మ కొండ లో పవన్ కళ్యాణ్ గారి OSD మధు ని కలిసిన కురబలకోట మండల జనసైనికులు...





**మదనపల్లి** :మంగళవారం ఉదయం పవన్ కళ్యాణ్ గారి OSD మధు గారు ఫ్యామిలితో రెడ్డెమ కొండ పూజకు రావడం తో... కురబలకోట మండల జనసైనికులు శెట్టి రాజేష్,జన్నే అంజి,పూల రామచంద్ర, పతే హరిబాబు, రెడ్డి శేఖర్ కోసూరి,యనమల శ్రీరాములు, భరత్ నాయక్ మొదలగు వారు కలిసి పూజలో పాల్గొని.. తంబళ్లపల్లి నియోజకవర్గం కురబలకోట మండలం లో ప్రజలకు సంబంధించి పల్లెబాట ప్రోగ్రామ్స్ చేస్తున్నట్లు వివరించారు..వివిధ డిపార్ట్మెంట్స్ పనితీరు ని వివరించారు... అదేవిధంగా అన్నీ డిపార్ట్మెంట్స్ పల్లెబాట లో ప్రజలకు సానుకూలం గా ఉండేటట్లు చూడాలని విన్నవించారు..

# దుర్గాదేవిగా విజయదుర్గ అమ్మవారు

### పి.ఆర్.బి ఆధ్వర్యంలో విశేష పూజలు



**సిద్ధవటం సెప్టెంబర్ 30 :**మండలంలోని ఉప్పర పల్లి పంచాయతీ సాయినగరు లోని శ్రీ భద్రావతి భావ నారాయణ స్వామి ఆలయంలో కొలువుదీరిన విజయదుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.అందులో భాగంగా 9వ రోజు మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా విజయదుర్గ అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.విగ్రహ దాత పుత్తా రామభద్రయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.అర్చకులు అమర్నాథ్ శర్మ మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పి ఆర్ బి హ్యాండ్లూమ్ అధినేత పుత్త రామభద్రయ్య కుమారులు,పుత్తా బాబు,నాగభూషణం ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాల నుండి ఉత్సవాలు వై బోవహితంగా జరుగుతున్నాయన్నారు. ప్రతిరోజు సాయంత్రం ప్రత్యేక కోలాటాలు వచ్చిన భక్తులకు ప్రసాదాలు ఏర్పాటు చేశామన్నారు.దసరా వేడుకల్లో అమ్మవారిని కొలిచిన భక్తులకు,సకల భోగ్యాలు అనుగ్రహం ఉంటుందని అమర్నాథ్ శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

# బుడిగుంటపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా







**చిట్వేల్, సెప్టెంబర్ 30 :**కోడూరు మండలం బుడిగుంటపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. గరుడోత్సవం సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, తన సతీమణి ముక్కా వరలక్ష్మితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు ముక్కా దంపతులను పూర్ణకుంభంతో ఘనంగా ఆహ్వానించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు. అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్న ముక్కా దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ "ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక శక్తిని పెంపొందిస్తాయి. ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలి" అని ఆకాంక్షించారు.

# ప్రపంచ శాకాహార కేంద్రంగా భారతం

### (01 అక్టోబర్ "ప్రపంచ శాకాహార దినోత్సవం" సందర్భంగా)

వ్యక్తిగత ఆరోగ్యం, జంతు సంక్షేమం, పర్యావరణ సమతుల్యత సాధనలో మొక్కలు/వృక్ష ఆధార శాకాహార జీవనశైలి దోహద పడుతున్నది. శాకాహారంలో పోషక విలువలు మెండుగా ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా దినదినం శాకాహారులు పెరగడం గమనిస్తున్నాం.మానవాళి,పర్యావరణ శ్రేయస్సులో శాకాహారం అందిస్తున్న ప్రయోజనాలను సామాన్యులకు అవగాహన పరచడానికి ప్రతి ఏట 01 అక్టోబర్ రోజు "ప్రపంచ శాకాహార దినోత్సవం (వరల్డ్ వెజిటేరియన్ డే)" పాటించుట 1977 నుంచి ఆనవాయితీగా మారింది.అక్టోబర్ మాసాన్ని "శాకాహార అవగాహన మాసం"గా పాటిస్తున్న వేళ మొదటి రోజు 01 అక్టోబర్ రోజున ప్రపంచ శాకాహార దినం నిర్వహించుకోవడం కొనసాగుతున్నది. శాకాహారం తీసుకోవడం వల్ల వాతావరణ ప్రతికూల మార్పుల కట్టడి, వ్యక్తిగత ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, జంతు సంక్షేమం లాంటి ఉపయోగాలు కలుగుతున్నాయి. శాకాహారులు పెరిగితే జంతు సంహారం తగ్గుతుంది. మాంసాహారంతో పోల్చితే శాకాహారం జీర్ణం కావడం తేలిక.

**ప్రపంచ శాకాహార దినం కార్యక్రమాలు:**

శాకాహార ప్రయోజనాలను వివరించడానికి ప్రచారాలు, అవగాహన సదస్సులు, విద్యాలయాల్లో పోటీలు, పౌర సమాజంలో చైతన్య కార్యక్రమాలు, మొక్కల ఆధారిత ఆహార పదార్థాలను ప్రోత్సహించే ప్రభుత్వ చర్యలు, ఉచిత శాకాహార పంపిణీ, సామాజిక మాధ్యమ ప్రచారాలు, ర్యాలీలు, శాకాహార వంటల పోటీలు లాంటి పలు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చు. శాకాహారంతో భూమాతను ఎనలేని మేలును చేసిన వారం అవుతాం.శాకాహారంతో జంతు రక్షణ, భూగ్రహ పరిరక్షణ జరుగుతాయి.మనం తీసుకునే ఆహారమా మన ఆరోగ్యానికి పునాది అని తెలుసుకోవాలి. గుండె సంబంధ వ్యాధులు, స్ట్రోక్, క్యాన్సర్, టైప్-2 మధుమేహం లాంటి జబ్బుల కట్టడికి శాకాహారందోహదపడుతున్నది.మాంసాహారం కోసం జంతు సంహారం జరుగుతోంది.మాంసాహార జంతువులను పెంచడానికి అపారమైన హరిత వనాలు లేదా అడవులు కావాలి.శాకాహార పంటలుపండించడానికితక్కువనీరు,నేల,ఇంధనం అవసరం అవుతాయి

**ప్రపంచ శాకాహారుల కేంద్రంగా భారత్:**

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 355 మిలియన్ల శాకాహారులు ఉన్నట్లు అంచనా. ప్రపంచ దేశాల్లో అత్యధికంగా భారత్‌తోనే దాదాపు 40 శాతం వరకు ప్రజలు శాకాహారం తీసుకుంటు న్నారు. ఆధ్యాత్మిక, పలు ఆచారాలతో శాకాహారులకు ప్రపంచ కేంద్రంగా భారతం నిలుస్తున్నది. ఇజ్రాయిల్, తైవాన్, ఇటలీ, జర్మనీ, ఆస్ట్రియా లాంటి దేశాల్లో కూడా అధిక శాకాహారులు కనిపిస్తారు. ఇతర దేశాల్లో 10 - 15 శాతం ప్రజలు మాత్రమే శాకాహారం తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఒక కాలరీ విలువ కలిగిన మాంసాహారం కోసం 78 కాలరీల శిలాజ ఇంధనం అవసరం అవుతుండగా, 1 కాలరీ శాకాహారం పండించడానికి కేవలం 1 కాలరీ ఇంధనం మాత్రమే అవసరం అవుతుంది. శాకాహారంలో అత్యవసర పోషకాలైన ఫైబర్, ఫోలిక్ ఆసిడ్, విటమిన్ సి/ఈ, మెగ్నీషియం, మంచి కొవ్వు లాంటివి సమృద్ధిగా ఉంటాయి. తక్కువ కొలెస్టరాల్‌ను కలిగిన శాకాహారం తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం, శరీర బరువు సమతుల్యంగా ఉంటాయి.

**పలు రకాల డైట్స్:**

పలు రకాల వెజిటేరియన్ డైట్‌లో లాక్టో-ఓవో-వెజిటేరియన్స్ (శాకాహారం, గుడ్లు, పాల ఉత్పత్తులు తీసుకోవడం), లాక్టో-వెజిటేరియన్స్ (శాకాహారం, పాల ఉత్పత్తులు తీసుకోవడం), ఓవ-వెజిటేయన్స్ (శాకాహారం, గుడ్లు తీసుకోవడం, పాల ఉత్పత్తులను నిషేధించడం), ఫ్లెగ్జిటేరియన్స్ (శాకాహారంతో పాటు అరుదుగా మాంసాహారం కూడా తీసుకోవడం), పెస్కటేరియన్స్ (శాకాహారంతో పాటు చేపలను తీసుకోవడం), వీగన్స్ (కేవలం మొక్కల ఆధార ఆహారం మాత్రమే తీసుకోవడం) లాంటి ఆహార అలవాట్లను పాటించే ప్రజలు ఉన్నారు. శాకాహార భోజనాలను ప్రోత్సహిస్తూ, మాంసాహారాన్ని క్రమంగా తగ్గించుకునే ప్రయత్నాలు చేయడం వల్ల ప్రత్యక్షంగా ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు పరోక్షంగా జంతువుల శ్రేయస్సు, పర్యావరణ సమతుల్యత పెరుగుతాయి.

మన జీవనశైలిలో స్వల్ప మార్పులు చేసుకొనడం వల్ల బహుళ ప్రయోజనాలు కలుగుతాయని గమనించి, మాంసాహారులు క్రమంగా శాకాహారం వైపు మారడానికి అడుగులు వేయాలి, ఆరోగ్యాలు మెరుగు పడాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# నేటి పౌర సమాజ నిరాదరణలో వయోవృద్ధులు

### (01 అక్టోబర్ "అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం" సందర్భంగా)

భారత దేశంలో 60 ఏండ్లు లేదా ఆ పైన వయస్సు కలిగిన ప్రజలను "వయోవృద్ధులు"గా వర్గీకరిస్తాం. భారత్‌లో పన్నుల విభాగం నిర్వచనం ప్రకారం, 60 నుంచి 79 ఏండ్ల వయస్సు ఉన్న వారిని "సీనియర్ సిటిజెన్స్" అని, 80 ఏండ్లు లేదా ఆపైన వయస్సు కలిగిన వీరిని "సూపర్ సీనియర్ సిటిజెన్స్" అని పిలుస్తాం. నిన్నటి కాలంలో హీరోలు, పౌర సమాజానికి నాయకత్వం వహించిన వారు, అపార అనుభవాల పుట్టలు, వివేకవంతులు, నేటి యువతకు సరైన మార్గనిర్దేశకులు అయిన వయోవృద్ధుల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస చొరవతో ప్రతి ఏట 01 అక్టోబర్ రోజున "అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఓల్డర్ పర్సన్స్)"ను పాటించడం ఆనవాయితీగా మారింది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సంస్థలు, పౌర సమాజం వయో వృద్ధులను తగు రీతిలో గౌరవంగా చూసుకోవడంతో పాటు వారు నిర్వహించిన పాత్రను తగు రీతిలో గుర్తు చేసుకుంటూ, వారి అభిప్రాయాలకు విలువను ఇస్తూ, వారి శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇస్తూ, వారికి కృతజ్ఞతలను వ్యక్తం చేస్తూ, వారి హక్కులను గౌరవిస్తూ పలు కార్యక్రమాలను నిర్వహించడం ఈ దినోత్సవ ప్రత్యేకతగా గమనించాలి.

**అంచర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2025 ఇతివృత్తం:**

అంతర్జాతీయ వయోవృద్ధుల దినం ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తులు చేయడం జరుగుతున్నది. వయో వృద్ధులు నేటి సమాజ పునాది రాళ్లు అని గమనించి వారిని సముచితంగా గౌరవించుకోవడం, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేయడం, వారి సమ్మిళిత అభివృద్ధికి బాటలు వేయడం కొనసాగుతూనే ఉండాలని ఐరాస సూచిస్తున్నది. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2025 ఇతివృత్తంగా "జాతీయ, అంతర్జాతీయ ప్రగతిలో వయోవృద్ధులు : మన ఆశయాలు, మన శ్రేయస్సు, మన హక్కులు" అనే అంశాన్ని తీసుకొని అవగాహన కలిపించడం జరుగుతున్నది. పథక రచనలు, పౌర సమాజ సమస్యలు, కుటుంబ ఇబ్బందులకు పరిష్కారాలు ఇవ్వడంలో వయోవృద్ధుల అభిప్రాయాలను ఆచరణలో పెట్టాలని నేటి తరం గుర్తుంచుకోవాలి.వయోవృద్ధులకు ప్రాధాన్యం ఇస్తూనే వారి విజయ గాథలను ప్రచారం చేయడం, వారి సూచనలు పాటించడం జరిగిన నాడు సమాజంలో శాంతి నెలకొంటుందని మరువరాదు. వయోవృద్ధులతో నేటి తరం వయస్సు వ్యత్యాసాలను మరిచి అందరూ కలిసి ఆనందంగా గడపడం కూడా వయోవృద్ధుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి ఉపయోగపడుతుంది.

**వయోవృద్ధులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు:**

నేటి పౌర సమాజంతో డిజిటల్ కాలపు యువత తమ ఇంట్లోని వయో వృద్ధులను చిన్న చూపు చూడడం, వారికి ఏమీ తెలియదు అన్నట్లుగా భావించడం కొనసాగుతున్న ఏఐ యుగంలో ఉన్నాం. కొన్ని సందర్భాల్లో మనవడు లేదా మనుమరాలు కూడా తాతను పట్టించుకోవడం లేదు, వారి అభిప్రాయాలను అడగడం లేదు సరికదా వారిని ఒక కుటుంబ సభ్యుడిగా కూడా చూడడానికి సంకోచిస్తున్నారు. నేటి జనాభాలో 22 శాతంగా ఉన్న వయోవృద్ధులను గత చరిత్ర నిర్మాతలుగా చూడడం మంచిది. వారి విజ్ఞాన వివేకాలు నేటి తరానికి చక్కటి మార్గాన్ని చూపుతాయి. కుటుంబ సాంప్రదాయాలను సూచించడం, వివేకంతో సమస్యలకు సత్వర పరిష్కారాలు చూపడం, ఆరోగ్యం సహకరిస్తే సీనియర్ సిటిజెన్స్ స్వచ్ఛందంగా రంగంలోకి దిగి సేవలు చేయడం జరుగుతుంది. నేటి వయో వృద్ధులు దీర్ఘకాలిక వ్యాధులు, ఒంటరితనం, నిరాదరణ, అనారోగ్య సేవలు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక బలహీనతలు, కీళ్ల నొప్పులు, సులభంగా నడవలేక పోవడం, కుటుంబం పై ఆధారపడడం, చిన్న చూపు లేదా వేదనలకు గురి కావడం, సామాజిక సహాయం కొరవడడం, సౌకర్యాల లేమి, అంగ వైకల్యం, సహాయం చేసే చేతులు లేకపోవడం, సామాజిక బహిష్కరణ లాంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వివిధ తరాల సమావేశాలు, ప్రోత్సాహక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, వయోవృద్ధులకు తగు సేవలు చేయడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, సీనియర్ సిటిజెన్స్ సేవా కేంద్రాల్లో స్వచ్ఛందంగా పని చేయడం, వయోజనుల విజయ గాథలను ప్రచారం చేయడం లాంటి కార్యక్రమాలకు జాతీయ సీనియర్ సిటిజెన్స్ దినం వేదిక కావాలి.వయోవృద్ధుల దినం రోజున వారి ముఖాల్లో నవ్వుల పువ్వులు చూడడానికి ప్రయత్నించాలి. సీనియర్ సిటిజెన్స్‌కు సంబంధించిన నినాదాలను ప్రచారం చేయాలి. మనల్ని కంటికి రెప్పలా పెంచి మంచి స్థాయిని కల్పించి, తమ సంపాదనను మన ఎదుగుదలకు నీళ్ల వలె ఖర్చు చేసిన వయోవృద్ధులను గుండెలో పెట్టుకొని చూసుకోవడం మన కనీస కర్తవ్యం. వయో వృద్ధులు సజీవ గ్రంథాలయాలు, అపార వివేక నిఘంటువులు. నిన్నటి రోజుల్లో నేటి వయో వృద్ధులు చేసిన అద్వితీయ సేవలను గుర్తు చేసుకుంటూ, మన ఎదుగుదలకు వారి సలహాలను మెట్లు తీసుకుంటూ, వారితో కలిసి కుటుంబం సంతోషంగా సాగిపోవడమే మన ముందున్న ఏకైక మార్గం అని మరువరాదు. నేటి యువత కూడా రేపటి వయో వృద్ధులని గుర్తుంచుకోవాలి. సీనియర్ సిటిజెన్స్‌కు నేటి తరం ఊత కర్రలు కావాలి. నేటి తరం యువత ఎగరడానికి వయోవృద్ధుల అనుభవాలను రెక్కలుగా మార్చుకోవాలి. వయోభేదం మరిచి సమ్మిళిత పౌర సమాజ స్థాపనకు కృషి జరగాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# రక్త దానంతో ప్రాణదానం : ఐక్యతతో జీవితాలకు సురక్ష

### (01 అక్టోబర్ : జాతీయ స్వచ్ఛంద రక్త దాన దినోత్సవం" సందర్భంగా)

కృత్రిమంగా ప్రయోగశాలలో యతయారు చేయలేని అమూల్య జీవన పదార్థం రక్తం. రక్తానికి ప్రత్యామ్నాయం లేదు. రక్త విధులకు సత్సమానం లేదు. అనుక్షణం జీవ కణజాలానికి అవసరమైన ఆక్సీజన్‌ను ఒసరఫరా చేస్తూ, వ్యర్థ పదార్థాలను విసర్జించే అమూల్య విధులను నిర్వహిస్తున్న రక్తం జీవితాలకే ఆధారం అవుతున్నది. ఒక వ్యక్తి ప్రమాదాలు, తీవ్ర వ్యాధులు, ప్రసవాలు, రక్తహీనత కలిగిన వ్యక్తులు, ఎముకల మజ్జ లోపాలు, శస్త్రచికిత్సలు, ఇతర అత్యవసర సందర్భాల్లో రక్తం అందించాల్సి వచ్చినపుడు ఏమీ ఆశించకుండా స్వచ్ఛందం రక్త దాతలు దేవుళ్ల రూపంలో కలిపిస్తారు.రక్తం దానం చేయడంతో ప్రాణాలు నిలబడతాయి, కుటుంబాలు నిలుస్తాయి. సమయానికి రోగికి సురక్షిత రక్త దాత భగవంతుడి ప్రతిరూపంగా దొరకడం ఓ అదృష్టం. రక్తం దొరక్క ప్రాణం పోవడం పౌర సమాజానికి అవమానకరం, ఆక్షేపణీయం. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల రోగులు రక్త దాతల అమూల్య సేవలతో ప్రాణాలను నిలుపుకుంటున్నారు.

**ఐక్యతతో రక్తదానం - ప్రాణదాన నినాదం :**

ప్రాణ దాతలుగా విశేష కృషి చేస్తున్న స్వచ్ఛంద రక్త దాతలకు కృతజ్ఞతలు సమర్పించడం, నూతన రక్త దాతలను ప్రోత్సహించడం, రక్తదానం పట్ల అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలను జాతీయ స్థాయిలో నిర్వహించడానికి డాక్టర్ జోలి, స్వరూప కిషన్ చొరవతో ప్రతి ఏట 01 అక్టోబర్ రోజున దేశవ్యాప్తంగా "జాతీయ స్వచ్ఛంద రక్త దాన దినోత్సవం (నేషనల్ వాలంటరీ బ్లడ్ డోనేషన్ డే)" నిర్వహించడం జరుగుతోంది. అదే విధంగా ప్రపంచవ్యాప్తంగా 14 జూన్ రోజున కూడా "ప్రపంచ రక్త దాతల దినోత్సవం" జరుపుకోవడం కూడా ఆనవాయితీగా మారింది. 2025 జాతీయ స్వచ్ఛంద రక్త దాన దినం ఇతివృత్తంగా "రక్త దానం, ఆశలు నిలుపుదాం : ఐక్యతతో ప్రాణ దానం చేద్దాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. జాతీయ స్వచ్ఛంద రక్త దాన దినం వేదికగా రక్త దాన శిబిరాల నిర్వహణ, రక్త దాతల నిస్వార్థ సేవలను గుర్తించడం, విద్యాలయాల్లో సెమినార్లు లేదా కార్యశాలలు, అవగాహన ర్యాలీలు, సెలబ్రిటీలతో ప్రచారాలు, వీధి నాటికలు, ఫ్లాష్ మాబ్స్, సామాజిక మాధ్యమ ప్రచారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వాలు/ఎన్‌జీఓలు/పౌర సమాజం/అంతర్జాతీయ సంస్థల సమన్వయం లాంటి అంశాలను నిర్వహించాలి లేదా అవగాహన పరచాలి.

**ఎవరు, ఎప్పుడు రక్త దానం చేయవచ్చు :**

రక్తం, ప్లేట్‌లెట్స్ లాంటి ఇతర రక్త ఉత్పత్తుల దాతల కొరత భారత్‌ను పట్టి పీడిస్తున్నది. యువ జనాభా అధికంగా ఉన్న దేశంలో రక్త కొరత ఏర్పడడం సోచనీయం. 18 నుంచి 65 ఏండ్ల వయస్సు ఉన్న ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ఎప్పుడైనా రక్తదానం చేయవచ్చు. ప్రతి 3 నెలలకు ఒకసారి పురుషులు, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి మహిళలు రక్తదానం చేయవచ్చు. రక్తదాత శరీర బరువు 45 కెజీలకు మించి ఉండాలి. రక్తంలో కనీస హిమోగ్లోబిన్ 12.5 గ్రా/డిఎల్ ఉండాలి. రక్తదానం వల్ల దాతకు పలు ప్రయోజనాలు కలుగుతాయి. దాత శరీరంలో రక్త రాళ్లు (బ్లడ్ స్టోన్స్) ఏర్పడకుండా అడ్డుకోవడం, దాత ఆరోగ్యానికి ఊతం లభించడం, దాత మానసిక సంతృప్తి పెరగడం, ప్రాణ దానం చేశాననే భావనతో సంతృప్తి లభించడం, గుండె ఆరోగ్యం మెరుగుపడడం, నూతన రక్త కణాలు ఉత్పత్తి కావడం లాంటి ప్రయోజనాలు రక్త దాతలకు కలుగుతాయి.

**యువభారతంలో రక్త దాతల కొరత :**

ప్రపంచవ్యాప్తంగా సాలీనా దాదాపు 120 మిలియన్ల రక్తదానాలు, భారత్‌లో 11.45 మిలియన్ల రక్త దానాలు జరుగుతున్నాయని తెలుస్తున్నది. భారత్‌లో 13 మిలియన్ల రక్త దానాల అవసరం ఉంది. అనగా, మన భారత్‌లో 12 లక్షల యూనిట్ల రక్త కొరత ఉన్నది. ప్రపంవ్యాప్తంగా 170 దేశాల్లో 12,700 బ్లడ్ బ్యాంకులు పని చేస్తున్నాయి. సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి 1000 మందిలో 33 రక్తదానం చేస్తుండగా, భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నలుగురు మాత్రమే రక్త దానానికి ముందుకు వస్తున్నారు. ప్రభుత్వాలు, బ్లడ్ బ్యాంకులు, ఆసుపత్రులు, స్వచ్ఛంద సేవకులు, ఉన్నత విద్యా సంస్థలు కలిసి ప్రపంచ రక్త దాతల దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అవగాహన కల్పించాలి. ఢిల్లీ లాంటి నగరాల్లో అవసరం కన్న అధికంగా రక్త దాతలు, బీహార్ లాంటి రాష్ట్రాల్లో రక్తదాతల తీవ్ర కొరత కనిపిస్తున్నాయి. రక్త దానంతో పాటు అవయవ దానాలు,పార్థివ గేహ దానాలను కూడా ప్రోత్సహించాలి, కొన ఊపిరితో ఉన్న అభాగ్యుల శ్వాసను నిలపాలి. ప్రతి యువకుడు సాలీనా కనీసం 2 లేదా 3 సార్లు రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో రోగులకు రక్తం అవసరం అయినపుడు సంబంధిత రక్త గ్రూపు కలిగిన దాతలు ముందుకు రావాలి, మరో ప్రాణం నిలపడానికి వచ్చిన అద్భుత అవకాశాన్ని తీసుకోవాలి. రక్త కొరతతో ప్రాణాలు పోకుండా యువ దాతలు నడుం బిగించాలి. అభాగ్యుల ప్రాణాలు నిలుపడానికి డబ్బు మాత్రమే అవసరం కాదని, నిరుపేద యువకుడు కూడా రక్త దానం చేసిన మరొకరి ప్రాణం నిలుపవచ్చని తెలుసుకోవాలి. అత్యధిక యువత ఉన్న భారతంలో రుధిర కొరత వేధించడం అవమానకరం అని భావిద్దాం, స్వచ్ఛంద రక్తదాతలుగా మారుదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# 72.00 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి పట్టణం సెప్టెంబర్ 30 :** మంగళవారం ఉదయం పట్టణంలోనే మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 92 మంది లబ్ధిదారులు వైద్య ఖర్చుల నిమిత్తం... రూ. 72,00,000/-విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి . ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి 5 కోట్ల 32 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత మంత్రి మండిపల్లి చెక్కులు పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని యోగక్షేమాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నాను. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

# గుడికల్ మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ





**ఎమ్మిగనూరు ప్రతినిధి 30:**గుడికల్ గ్రామంలో భారీ వర్షానికి ఇంటి పైకప్పు కూలి చనిపోయిన లక్ష్మీకాంత్ (70), నాగరాజు (50) భౌతికకాయాలను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నివాళులర్పించారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# అమ్మ పేరుతో ఒక మొక్క ధర్మవరం ఎల్సీకే పురంలో ప్రత్యేక కార్యక్రమం




**ధర్మవరం ప్రతినిధి 30:**ప్రధానమంత్రి మోదీ స్ఫూర్తితో ధర్మవరం పట్టణంలో పచ్చ దనం విస్తరణప్రధానమంత్రి మోదీ పిలుపుతో పచ్చదనం వైపు ధర్మవరం అడుగులు వేస్తూ ప్రకృతిని కాపాడటం మన అందరి కర్తవ్యం భవిష్యత్ తరాల కోసం పచ్చదనం పెంపు అవస రమని చెట్లు నాటడం మాత్రమే కాదు, వాటిని పెంచి సంరక్షించాలని మంత్రి సత్యకుమార్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నమో వనం ఏక్ పెడ్ మాకే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క) ఉద్యమంలో భాగంగా మంగళవారం ధర్మవరం పట్టణంలోని ఎల్సీకే పురంలో ప్రత్యేక కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ మన అందరి బాధ్యత. పర్యావరణ సంతులనం కాపాడుకోవడమే కాదు, మన తల్లుల పట్ల కృతజ్ఞతగా ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటాలి.తల్లి మనకు జీవితం ఇచ్చింది, అలాగే ప్రకృతి మనకు ఆహారం, నీరు, ఆక్సిజన్ ఇస్తోంది.ఈ రెండిం టిని గౌరవించేందుకు ఈ ఉద్యమం ఒక విశిష్టమైన అవకాశం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని కోరుతున్నాను అని పిలుపు నిచ్చారు. అదేవిధంగా చెట్లు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్దవిగా చేయడం మన బాధ్యత, పచ్చదనం పెంపుతో వాతావరణ మార్పులకు ఎదుర్కోవచ్చు, మనం నాటిన మొక్కలు భవిష్యత్ తరాలకు ఆక్సిజన్, నీడ, ఆహారం అందిస్తాయి, ధర్మవరం నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపే కృషిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడ్స్ దేవానంద్, బిజెపి జిల్లా అధ్యక్షులు జివిం. శేఖర్, మున్సిపల్ శానిటరీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా దేవిగా దర్శనమిచ్చిన మంగళగౌరీ అమ్మవారు



**సిద్దవటం సెప్టెంబర్ 30 :**
సిద్ధవటం మండలం మాధవరం-1లోని శ్రీమంగళ గౌరీ సమేత అమరలింగేశ్వరుని ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.దుర్గాష్టమి సంద ర్భంగా 9వ రోజు(మంగళవారం) అర్చకులు జింకా సాంబయ్య మంగళగౌరీ దేవి అమ్మవారికి విశేష పూజలు చేశారు.దుర్గా దేవిగా అలంకరించారు.పరిసర భక్తులు, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓట్ చోర్ - గద్దె చోడ్

## బిజేపి ఓట్ల దొంగలను గద్దె దించేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదు



**కళ్యాణదుర్గంసెప్టెంబర్ 30 :** ఏఐసీసీ ఏపీసీసీ ఆదేశాల మేరకు మంగళవారం రోజున కళ్యాణదుర్గం పట్టణంలోని స్థానిక టి సర్కిల్ వద్ద ఓట్ చోర్ - గద్దె చోడ్ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని బీజేపీ చేస్తున్న ఓటు చోరీ ను నిరసిస్తూ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీ నాయకులు ఓట్ల చోరీకి పాల్పడుతూ అధికారం చేపట్టి ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో రాహుల్ గాంధీ వివరిస్తూ పోరాటం చేస్తున్నారు. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతును కూడగట్టి బీజేపీ చేస్తున్న ఓట్ల చోరీని దేశవ్యాప్తంగా విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజాస్వామ్య వ్యవస్థను కూని చేస్తూ కేవలం అధికార దాహంతో అడ్డదారుల్లో వివిధ రాష్ట్రాలలో బిజెపి ఓట్ల దొంగతనం చేసిందని, బీజేపీ ఓట్ల దొంగలను గద్దె దించేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదు.బీజేపీ ని గద్దె దించుదాం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పి.రాంభూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మాల ఎర్రిస్వామి,బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ కృష్ణమూర్తి, శెట్టూరు మండల కన్వీనర్ గోవిందప్ప, కుందుర్పి కన్వీనర్ మర్రిస్వామి, కళ్యాణదుర్గం మండలం కన్వీనర్ తిమ్మరాజు, పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్ ప్రసాద్, కరెంటు గోవిందప్ప,కరీం సాబ్, వెంకటరమణ, సురేష్, తమ్మన్న, మంజునాథ్, రవికుమార్, హనుమంతరాయుడు, లింగన్న యాదవ్, పరమేశ్వరప్ప, చిరంజీవి, చాపిరి పరమేష్, మల్లికార్జున, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, వెంకటేశులు, నారాయణ, తిమ్మప్ప, వన్నూరుస్వామి, మచ్చన్న, రామూర్తి, శివకుమార్, మారెన్న, కృష్ణమూర్తి, సిద్దప్ప, నారాయణ స్వామి, గిరి,తిమ్మప్ప, వెంకటరమణ, శీనా, రఘు తదితరులు.

# మన జీవనశైలిలో భాగమైన కాఫీ రుచులు

**(01 అక్టోబర్ "అంతర్జాతీయ కాఫీ దినోత్సవం" సందర్భంగా)**

ఉదయం లేవగానే ఓ కప్పు కాఫీ కావాలని అడిగే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. సాధారణ పట్టణాల్లో, హైవేల వెంట కాఫీ షాపులు కనిపించడంతో సర్వసాధారణం అయ్యింది. స్నేహితులు, ప్రేమికులు, వ్యాపార చర్చలు, పరిచయస్థుల కలయిక లాంటివి కొనసాగడానికి కాఫీ షాపులు ఉపయోగపడు తున్నాయి. కాఫీ పానీయ వైవిధ్యం, నాణ్యత, అభిరుచి ప్రచారం, కాఫీ రైతుల సమిష్టి కృషి, అంతర్జాతీయ సహకారం, కాఫీ ప్రేమికుల ఏకీకరణ, ప్రపంచవ్యాప్త కాఫీ వాణిజ్యం లాంటి అంశాలను అవగాహన పర్చడానికి ప్రతి ఏట "అంతర్జాతీయ కాఫీ దినోత్సవం (ఇంటర్నేషనల్ కాఫీ డే)" పాటించడం 2015 నుంచి ఆనవాయితీగా వస్తున్నది. నేడు కాఫీ మన రోజువారి వంటల్లో ఒక ప్రధాన పానీయంగా మన వంటింటిలోకి చేరి తన స్థానాన్ని సుస్థిర పరుచుకుంది. బ్రూ, నెస్లే లాంటి బ్రాండెడ కాఫీలు నేడు సాధారణ జనాల వరకు చేరడం గమనిస్తున్నాం.

**ప్రపంచవ్యాప్తంగా కాఫీ పానీయ సేవన అలవాటు:**

చల్లని లేదా వేడి వేడి కాఫీ పానీయాన్ని జుర్రుకుంటూ తన్మయత్వం చెందడానికి కాఫీలో ఉన్న 'కెఫీన్' అనబడే నాడీమండల ఉత్తేజిత పదార్థం కారణం అవుతున్నది. ప్రతి రోజు శక్తిని ఇస్తూ మన హృదయాన్ని వేడి చేయగల కాఫీ ఒక సుగంధ, సుసంపన్న పానీయంగా దోహదపడుతున్నది. బ్లాక్, క్రీమీ, స్పైసీ, కోల్డ్, నురగలెత్తిన హాట్ కాఫీలు మనకు అందుబాటులోకి వచ్చాయి. కాఫీ ప్రియులు ఈ రోజును ఒక పర్వదినంగా భావించి పలు రకాల కాఫీలను సేవిస్తూ సంబరాలు జరుపుకోవాలి. కాఫీ ప్రియులను ఒక్క దగ్గరకి చేరి కాఫీ పండుగను నిర్వహించుకుంటూ, ఐక్యతకు బాబు వేద్దాం. కాఫీ పుట్టుక వివరాలను తెలుసుకుందాం. దాదాపు 12 శతాబ్దాల క్రితం కనుగొనబడిన కాఫీ కాలక్రమంలో పలు దేశాలు, ప్రాంతాలకు విస్తరించి, నేడు ప్రపంచవ్యాప్తంగా కాఫీ సువాసనలు గుప్పుమంటున్నాయి. కాఫీ ఉత్పత్తిలో భారత 7వ స్థానంలో ఉన్నది. కేరళ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలు కాఫీ రుచులను ఆస్వాదించడంలో ముందున్నాయి. ప్రపంచంలో సగటున అత్యధిక కాఫీ సేవించే (తలసరి 12 కేజీలు) దేశంగా ఫిన్‌లాండ్ నిలుస్తున్నది. ఫిన్‌లాండ్ తర్వాత నార్వే, ఐస్‌లాండ్, డెన్మార్క్ లాంటి దేశాల్లో కాఫీ తలసరి వినియోగం ఎక్కువగా ఉన్నది.

**అతి పెద్ద పరిశ్రమగా కాఫీ తయారీ:**

నేడు కాఫీ వాణిజ్యం ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. పేదలకు అందుబాటులో లేనంతగా ధరలు కూడా పెరిగాయి. నేడు కాఫీ తయారీ పరిశ్రమలు అతి పెద్ద స్థాయిలో నడుస్తున్నాయి. కాఫీ నేడు మధ్య తరగతి, సంపన్న వర్గాలకు మాత్రమే పరిమితం కావడం చూస్తున్నాం. కాఫీని పండించే రైతుల సమస్యలను సాను కూలంగా అర్థం చేసుకుంటూ నురగలు కక్కే ఓ కప్పు కాఫీ పానీయాన్ని చప్పరిస్తూ ఆస్వాదిద్దాం. డిజిటల్ యుగ నరుల్లో కాఫీ పానీయం సేవించే వారి సంకఖ్య క్రమంగా పెరుగుతోంది. నేడు అత్యధికంగా అమ్ముడు అవుతున్న సరుకుల్లో ఒకటిగా కాఫీ చేరిపోయింది.కాఫీ గొంతులోకి దిగందే దిన చర్య ప్రారంభం కావడం లేదు. ఇనిస్టంట్, ఫిల్టర్ కాఫీలు నేడు, దక్షిణాది రాష్ట్రాల్లో, ముఖ్యంగా తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో కాఫీ బహుళ ప్రచారంలో ఉన్నది, అధికంగా వినియోగిం చబడు తున్నది. అత్యధికంగా రోజుకు 70 కప్పుల కాఫీ తాగే వ్యక్తిగా సుసాన్ ఎర్లిచ్ పేరు పొందారు. కాఫీ ఉత్పత్తి చేసే దేశాల్లో బ్రెజిల్ రారాజుగా పేరు తెచ్చుకుంది. అమెరికాలో 66 శాతం వయో జనులు కాఫీ పానీయం సేవించే అలవాటు కలిగి ఉన్నారు. ప్రజలను కలిపే పానీయం కాఫీ. ప్రతి విజయవంతమైన రోజు వెనక కాఫీ ఉన్నది. కాఫీ కప్పులో ఓ మత్తు, గమ్మత్తు ఉన్నది. ప్రేమికుల మాట మంతికి కాఫీ మాధ్యమం వలె నిలుస్తున్నది. పరిమితులను పెట్టుకొని కాఫీ తాగడం అలవాటు చేసుకుందాం.

మధుపాళీ

# చారిత్రక ప్రాధాన్యతలున్న దేవాలయం- వేములవాడ భీమేశ్వరాలయం!

**కొద్ది రోజుల్లో రాజన్న గుడికి బాలాలయంగా మారనున్న భీమేశ్వర దేవాలయం!**






**వేములవాడ:** వేములవాడ శీరాజరాజేశ్వరాలయం అనేక చారిత్రక ప్రాధాన్యతలను సంతరించుకొన్నది. వేములవాడ చాళుక్యుల పరిపాలనా కాలం కంటే ముందుగా ఈ దేవాలయం ఉనికిలో ఉంది. వేములవాడ చాళుక్యుల పాలనతో ఈ దేవాలయానికి మహర్దశ ఏర్పడింది. వేములవాడ చాళుక్యులు ఈ ప్రాంతాన్ని వేములవాడ పాలనా రాజధానిగా క్రీ.శ. 750 -973 వరకు పాలించారు. నిజామాబాద్ జిల్లాలోని బోధన్ కేంద్రంగా వేములవాడ చాళుక్యులు కొద్ది కాలం పాటు పాలించారు. ఎందువల్లో వారు తమ రాజధానిని అస్మక దేశంలో ఉన్న వేములవాడకు మార్చుకొన్నారు. వేములవాడ చాళుక్యుల పాలన వంశస్థాపకుడైన వినయాదిత్య యుద్ధమల్లుడితో ప్రారంభమైంది. క్రీ.శ. 750లో రాష్ట్రకూటుల సేనాధిపతి గా ఉన్న వినయాదిత్యుడు బాదామి చాళుక్యులను ఓడించి, అధికారంలోమి వచ్చారు. అలా వేములవాడ చాళుక్యుల పాలన ప్రారంభమైంది. ఇందులో బద్దెగ రాజైన నాలుగో రాజు భీమేశ్వరాలయాన్ని వేములవాడ రాజధాని కేంద్రంలో గుడి చెరువుకు వెనక భాగంలో సమున్నతంగా ఎత్తైన అధిష్టానంతో నిర్మించారు. భీమ అంటే పద్దది అన్న అర్థం వస్తుంది. బృహదీశ్వరుడన్నా ఇదే అర్థాన్ని సూచిస్తుంది. ఇక్కడ లింగం పెద్దదిగా ఉండి పావన పట్టం విశాలంగా ఉంది. గర్భగుడి, అర్ధ మండపం, నాలుగు ఎత్తైన స్థంభాలతో రంగమండపం, ద్వారం ముందు విశాలమైన వేదిక ఉంది. ఎడమ వైపున అమ్మవారి విగ్రహం ఉంది. గర్భగుడి ముందు వినాయక విగ్రహం, చిన్న నందితో అర్థమండప నిర్మాణం సౌలభ్యంగా ఉంది.వేములవాడ భీమేశ్వరాలయాన్ని సుమారు 24 గుంటల విస్తీర్ణంలో నిర్మించారు. తూర్పుకు అభిముఖంలో నిర్మాణాలు సాగాయి. ఆలయం చుట్టూ కోట గోడల్లా ఆలయం పక్కాగా ప్రహరీ గోడల నిర్మాణాలున్నాయి. ఆలయాన్ని సుమారు ఆరేడు గుంటల స్థలంలో చతురస్రాకారంగా నిర్మించినట్లుగా కనిపిస్తుంది. ఆలయ శిఖరం చాపారేఖాకృతిలో ఉన్న రాష్ట్రకూటుల శైలికి, ఉత్తరాది శైలికి దగ్గరగా ఉంది, నిజామాబాద్ లోని కంఠేశ్వర్ శివాలయం గుడి గోపురం ఇదే నిర్మాణాకృతులకు దగ్గరగా ఉంది. వేములవాడ చాళుక్యులలోని వినయాదిత్యుని కన్నా ముందు ఉన్న నలుగురు రాజులు బోధన్ ను రాజధానిగా లేకుంటే వేములవాడ ను రాజధానిగా చేసుకొని పాలించారని డా. నేలటూరి వేంకటరమణయ్య గారి పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఇదే అంశాన్ని మరో చరిత్రకారుడు బిఎన్.శాస్త్రి, డా.జైశెట్టి రమణయ్యలు ఉదహరించినా వారు ఇద మిత్తంగా చెప్పలేకపోయారన్న వాదనలు వినిపించాయి. రాష్ట్రకూట రాజవంశానికి వీరు తొలుత నుండి సామంతులుగా ఉంటూనే, సమకాలీనంగా తమ రాజరికాన్ని, పరిపాలనను పరస్పర ప్రేమానురాగాలతో కొనసాగించినట్లుగా వీరిద్దరి రాజవంశాల రాజుల పాలనా చరిత్రలను చూస్తే అర్థమవుతుంది. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం రెండవ అరికేసరి క్రీ.శ. 940 కాలపు శాసనాల్లో ప్రస్తావనకు ఉంది. తర్వాత పశ్చిమ చాళుక్యరాజైన సామంతరాజు రాజాదిత్యుడు రాజన్న ఆలయాన్ని జీర్ణోద్ధరణ గావించి, అభివృద్ధి చేసినట్లుగా ఆలయం లో రెండు శాసనాలు ఉన్నాయి. వేములవాడ చాళుక్యులు, సమాంతరంగా ఉన్న రాష్ట్రకూటులు , తదుపరి అధికారంలోకి వచ్చిన పశ్చిమ చాళుక్యులు హిందూ దేవాలయాలతో పాటుగా, జైనాన్ని జైన మందిరాలను,జైన బసదుల నిర్మాణాలకు ముందుకు వచ్చారు.ప్రస్తుత విషయానికి వస్తే వేములవాడ శ్రీరాజరాజేశ్వరాలయ పునర్ నిర్మాణాన్ని విస్తరణ ప్రణాళికలో భాగంగా సుమారు వేయికోట్ల అంచనా వ్యయంతో చేబట్టారు. 2015 జూన్ 18న లోనే అధికారంలో ఉన్న అప్పటి తొలి సిఎం కె. చంద్రశేఖర రావు గారు వేములవాడ ఆలయ విస్తరణకు మాస్టర్ ప్లాన్ పేరిట నాలుగు వందల రూపాయలతో ఒక ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. గుడి చెరువులో 30 ఎకారాలను సేకరించారు. తదుపరి కోటి రూపాయలకు ఎకరం చొప్పున గుడి చెరువు కింద ఉన్న భూయజమానుల నుండి మరో 30 ఎకరాలుకొనుగోలు చేశారు. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవత విస్తరణ చేబట్టడానికి ముందుకు వచ్చింది.గత ఏడాది నవంబర్ 20 వ తేదీన ఆలయ విస్తరణ పనులకు సిఎం అనుముల రేవంతరెడ్డి శంఖుస్థాపన చేశారు. దేవాలయ విస్తరణ పనులు సుమారు రెండు నుండి మూడు సంవత్సరములు జరుగనుంది. ఇందులో భాగంగా ఈ ఆలయాన్ని మూసి వేసి, ప్రత్యామ్నాయ దేవాలయంగా చెప్పాలంటే బాలాలయంగా భీమేశ్వరాలయాన్ని తీర్చి దిద్దుతున్నారు. యాదగిరిగుట్ట దేవాలయాన్ని సుమారు 12 వందల కోట్ల రూపాయలతో చేబట్టి, 2017-2023 మధ్య పూర్తి చేశారు. కరోనా రావడం వల్ల ఆలయ నిర్మాణాదులు కొంత ఆలస్యంగా జరిగాయి. వేములవాడ ఆలయ మాస్టర్ ప్లాన్ అభివృద్ధి సైతం కరోనా వల్ల ఆగిపోయా యి.ఈ దసరా తెల్లారి నుండి ప్రత్యామ్నాయ దేవాలయంగా సమీపంలో ఉన్న భీమేశ్వరాలయాన్ని ప్రారంభించాలని స్థానిక ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ గారు పట్టుదలతో ఉన్నారు. సుమారుగా గత నెలన్నర కాలం నుండి ఆలయాన్ని భక్తుల దర్శనాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులకు 3.50 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించారు. ఆలయానికి ప్రస్తుతం ఉన్న ప్రధాన ద్వారంతో పాటుగా, కుడి ఎడమల్లో నూతన ద్వారాలను ప్రహరీ గోడల్ని చీల్చి తవ్వారు. భీమేశ్వరాలయం గర్భగుడి లోని రంగమండపంలో ఉన్న ఉత్తర ద్వారం నుండి దర్శనాల క్యూలైన్లు లోనికి వస్తాయి. దర్శించుకొన్న భక్తులు ఆలయ దక్షిణ ద్వారం నుండి బయటకు నిర్గమిస్తారు. అంతేకాక పార్వతీ పురం నుండి భక్తుల క్యూలైన్లను మొదలు పెట్టారు. వీరు అలా లోనికి వస్తారు. భక్తుల క్యూలైన్లు సుమారు నాలుగువందల మీటర్ల వరకు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. కోడె మొక్కుబడుల చెల్లింపులను ఈ ఆలయం చుట్టూ త్రిప్పడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.అంతేకాక భీమేశ్వరాలయం ముందున్న వేదపాఠశాలను మరో చోటికి మార్చారు. పక్కనే ఉన్న శంకరమఠంలో వెనుక భాగంలో అభిషేకం, నిత్యకళ్యాణ షెడ్ ల నిర్మాణాలను చకచకా చేబడుతున్నారు. భీమేశ్వరాలయం చుట్టూరా టీన్ రేకుల షెడ్స్ వేస్తున్నారు. ఇందులకు సంబంధించిన సుమారు ఇరవై కి పైగా సిమెంట్ దిమ్మెల నిర్మాణాలను పూర్తి చేశారు. సుమారు 1200 సంవత్సరాల కాలం నాటి వయస్సున్న దేవాలయాన్ని సురక్షితంగా తీర్చిదిద్దు తున్నట్లు ఆలయాధికారులు తెలిపారు. భీమేశ్వరాలయంలోని చారిత్రక శాసనాలు, జైన విగ్రహాలు, చౌముఖులను, బౌద్ధ విగ్రహాలను,శివలింగాలను, దేవీ దేవతా విగ్రహాలను పరిరక్షిస్తా మని, ఫెడస్టల్స్ పెట్టి సైట్ మ్యూజియంగా తీర్చిదిద్దుతామని, ఇందులో ఎలాంటి సందేహాలు లేవని ఆలయ ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. ఆలయ బుకింగ్ లు, నైవేద్యాల వంటశాల వంటివి చేబడుతున్నారు. వర్షాలు పడుతుండటం వల్ల పనులు నత్తనడకను సాగుతున్నాయని అధికారులు చెబుతున్నా రు. వేములవాడ విటిడిఏ అథారిటీ ఆధ్వర్యంలో ఈ పనులు సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ గా హరితా మేడం వచ్చారు. గత నెల కిందట ఆలయ ఇవోగా ఎల్. రమాదేవి గారు వినోద్ రెడ్డి గారి నుండి చార్జీ తీసుకొన్నారు. ఆలయ స్థపతి వర్ధన్, ఆలయ ఇంజనీరింగ్ విభాగం అధికారులు రాజేష్, డిప్యూటి ఈఈ లు మహిపాల్ రెడ్డి, మధు రఘునందన్, ఎఇ లు భీమేశ్వరాలయాన్ని తీర్చి దిద్దే పనుల్లో నిమగ్నమై ఉన్నారు.



సంకేపల్లి నాగేంద్రశర్మ, సీనియర్ జర్నలిస్ట్, వేములవాడ, కరీంనగర్. చరవాణి: 80748 26371.


# డిజిటల్ బుక్ పోస్టర్లు ఆవిష్కరణ



**సిద్ధవటం,సెప్టెంబర్ 30 :**కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి కంటే వైకాపా నాయకుల అక్రమ అరెస్టు శ్రద్ధ ఎక్కువ చూపుతుందని వైయస్సార్సీపి మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి అన్నారు.సిద్ధవటం మండలంలోని భాకరాపేట వైయస్సార్ కూడలి వద్ద సోమవారం మండల నాయకులు,కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలకంఠారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులు పేట్రేగిపోతున్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు డిజిటల్ బుక్కును తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల వైస్ ఎంపీపీ నారపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,పల్లె సుబ్బరామిరెడ్డి,కేవీ సుబ్బయ్య, కృష్ణ చైతన్య,ఎల్లయ్య యాదవ్, వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి,ఏకుల రామిరెడ్డి,ముసలి శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి,కుప్పం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పర్యటన సందర్భంగా మీడియాకు ప్రత్యేక ఆహ్వానం

**పుట్టపర్తి ప్రతినిధి 30:**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిచేతుల మీదుగాపింఛన్ల పంపిణీ కార్యక్రమంపుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్కపట్నం మండలం కృష్ణాపురం లో ఉదయం 8 గంటలకు పింఛన్ల పంపిణీ కార్య క్రమంలో పాల్గొంటారని ఉదయం 8:30గంటలకు యాదాలంక పల్లి లో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి, పాల్గొంటారు.ఉదయం 9 గంటలకు మారాల లో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.పాముదుర్తి లో ఉదయం 9:30 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 10.గంటలకు అగ్రహారం లో పింఛను పంపిణీకార్యక్రమంలోపాల్గొంటారుఉదయం 10:30 గంటలకు కొత్తకోటలో ఏర్పాటు చేసిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని ఉదయం 11 గంటలకు గులిపల్లి లో ఎమ్మెల్యే



పల్లె పెల్లి రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగాపింఛన్లు పంపిణీ కార్యక్రమంనిర్వహించనున్నారు.ఉదయం 11.30 గంటలకు సిద్దాపురంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ కార్యక్రమం



లో పాల్గొంటారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పర్యటన సందర్భంగా దయచేసి స్థానిక ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు హాజరుకావాలని కోరుతున్నాము.

# కరూర్ లో పర్యటించిన ఎంపీల బృందం

## మనసు కలిచివేసింది - ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

**ఏలూరు/కరూర్, సెప్టెంబర్ 30.** తమిళనాడు ?కరూర్ లో టీవీకే పార్టీ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటకు ఆ పార్టీతోపాటు, ప్రభుత్వ వైఫల్యం కూడా స్పష్టంగా కనపడుతోందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. తమిళనాడులోని కరూర్ లో టీవీకే పార్టీ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట జరిగిన ప్రదేశాన్ని 8 మంది సభ్యుల ఎన్డీఏ ఎంపీల బృందం పరిశీలించింది. ఈ బృందంలో సభ్యుడిగా ఉన్న ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అక్కడి నుంచే ఒక ప్రకటన విడుదల చేశారు.కేంద్ర ప్రభుత్వం, బీజేపీ జాతీయ అధ్యక్షుని సూచనలమేరకు దుర్ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి,స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకునే ప్రయ త్నం చేశామన్నారు. బాధితులను పరామర్శించినప్పుడు వారు చెప్పిన విషయాలు తమను ఎంతో ఆవేదనకు గురిచేశాయన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. మృతుల్లో మహిళలు, పిల్లలు, కొత్తగా పెళ్లైన జంటలు కూడా ఉండటం మనసును కలిచి వేసిందన్నారు.ఎన్డీయే ఎంపీల బృందానికి కన్వీనర్ గా వ్యవ హరించిన హేమమాలిని, బృందంలోని మరో సభ్యుడు బీజేపి ఎంపీ అనురాగ్ ఠాకూర్ విలేఖరులతో మాట్లాడుతూ.. టీవీకే పార్టీ నేతలు ర్యాలీ నిర్వహణ



సరిగా చేయలేకపోయారని, ప్రభుత్వ,పోలీసు వ్యవస్థ వైఫల్యం కూడా స్పష్టంగా కనపడుతోం దన్నారు. నివేదిక తయారు చేసి బీజేపీ జాతీయ అధ్యక్షునికి అందజేస్తామని ఎంపీల బృందానికి కన్వీనర్ గా వ్యవహరిస్తున్న హేమా మాలిని తెలిపారు.అంతకుముందు ఎంపీల బృందానికి కోయంబత్తూర్ ఎయిర్పోర్టులో తమిళనాడు బీజేపీ చీఫ్ నైనార్ నాగేంద్రన్, మాజీ అధ్యక్షుడు అన్నామలై సాదర స్వాగతం పలికారు.ముందుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ను పరామర్శించిన ఎన్డీయే ఎంపీల బృందం, అక్కడినుంచి కరూర్ లో ర్యాలీ జరిగిన ప్రదేశానికి వెళ్లి స్థానికులతో మాట్లాడి దుర్ఘటన జరిగిన తీరును



అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాలుగు బృందాలుగా విడిపోయిన ఎంపీల బృందం తొక్కిసలాట లో మృతి చెందిన ప్రతి ఒక్కరి ఇళ్లకు వెళ్ళి వారి కుటుంబ సభ్యు లను పరామర్శించారు శోకసముద్రంలో మునిగిపోయిన కుటుం బ సభ్యులకు ధైర్యం చెబుతూ, న్యాయం జరిగేట్లు చూస్తామని హామీ ఇచ్చారు. కరూర్ పరిశీలనకు వెళ్ళిన ఎన్డీయే ఎంపీల బృందంలో కన్వీనర్ హేమా మాలినితో పాటు, బీజేపీ ఎంపీలు అనురాగ్ ఠాకూర్, తేజస్వి సూర్య, బ్రజ్ లాల్, అప్రజిత సారంగి, రేఖా శర్మ, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు నైనార్ నాగేంద్రన్ మరియు బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు అన్నామలై ఇతర ముఖ్య నేతలు పాల్గొనడం జరిగింది.

# మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేఖంగా నిరసన

**-చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా**

**-ప్రభుత్వ చర్యలను తప్పుపట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు**

**చంద్రగిరి, సెప్టెంబర్ 30:**మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేయడాన్ని వ్యతిరేఖిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నాయకులు ప్రభుత్వం చర్యలను తప్పుబట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు శెల్వం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదేళ్లు ముఖ్యమంత్రిగా వున్న జగన్మోహన్‌రెడ్డి 17 మెడికల్ కాలేజీలను కట్టిస్తే 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని మెడికల్ కాలేజీలను కట్టించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిధులతో మెడికల్ కాలేజీలను కట్టించినప్పటికీ వాటిని ప్రయివేటు వ్యక్తులకు అప్పగించాలని చూడటం, పేద విద్యార్థులను వైద్య



విద్యకు దూరం చేయడమే అవుతుందన్నారు. అనంతరం పాకాల ఎంపీపీ లోకనాథం మాట్లాడుతూ జగనన్న మంచి పేరు వస్తుందన్న అక్కసుతో పేద విద్యార్థులకు అన్యాయం చేయడానికి కూటమి ప్రభుత్వం దిగజారడం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి పతనం తప్పదనిపిస్తోందని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల సంపదతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడిపేలా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం తిరుపతి రూరల్ మండలం ఎస్సీసెల్ అధ్యక్షులు లక్ష్మయ్య మాట్లాడుతూ జగనన్న పాలనలో పేద విద్యార్థులకు వైద్య విద్యను, వైద్యంను విరివిగా అందించాలన్న సంకల్పంతో మెడికల్ కాలేజీలను నిర్మిస్తే ఈ ప్రభుత్వం వాటిని పేదలకు దూరం చేయాలని అడ్డగోలుగా ప్రయివేటీకరణకు టెండర్లు పిలవడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం కుట్రలు చేసి ప్రశ్నించే వారి గొంతు నులిమేయడమే కాకుండా పేదలకు అందాల్సిన ఖరీదైన వైద్య విద్యను దూరం చేస్తోందని, ఈ చర్య క్షమించరానిదన్నారు. అన్ని వర్గాల ప్రజలు దీనిపై స్పందించి గత ప్రభుత్వంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మల్లారపు వాసు, చంద్రగిరి మండలం ఎస్సీసెల్ అధ్యక్షులు అజయ్, విద్యార్థి విభాగం నేత ప్రేమ్‌కుమార్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షలతో పేదలకు మెరుగైన వైద్యం, వైద్య విద్యను దూరం చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ ఎస్సీ విభాగపు నేతలు సందిపుట్టి బాల, వినోద్, ప్రవీణ్, హరి, పందిటి గోపి, మురళి, రమేష్, రాజ, పాకాల మండలం నుంచి ఎస్సీ సెల్ అధ్యక్షులు భాను, గోపి, మనోజ్, వినోద్, హరీష్‌లతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సౌదీలో చిక్కుకున్న నిజాంను వారం రోజుల్లో అనంతపురం తీసుకొస్తాం నిజాం కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ

**-చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా**

**-ప్రభుత్వ చర్యలను తప్పుపట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు**

**చంద్రగిరి, సెప్టెంబర్ 30:**మెడికల్ కాలేజీలను ప్రయివేటీ కరణ చేయడాన్ని వ్యతిరేఖిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నాయకులు ప్రభుత్వం చర్యలను తప్పుబట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు శెల్వం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదేళ్లు ముఖ్యమంత్రిగా వున్న జగన్మోహన్‌రెడ్డి 17 మెడికల్ కాలేజీలను కట్టిస్తే 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని మెడికల్ కాలేజీలను కట్టించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిధులతో మెడికల్ కాలేజీలను కట్టించినప్పటికీ వాటిని ప్రయివేటు వ్యక్తుల కు అప్పగించాలని చూడటం, పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేయడమే అవుతుందన్నారు. అనంతరం పాకాల ఎంపీపీ లోకనాథం మాట్లాడుతూ జగనన్న మంచి పేరు వస్తుందన్న అక్కసుతో పేద విద్యార్థులకు అన్యాయం చేయడానికి కూటమి





ప్రభుత్వం దిగజారడం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి పతనం తప్పదనిపిస్తోందని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల సంపదతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడిపేలా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం తిరుపతి రూరల్ మండలం ఎస్సీసెల్ అధ్యక్షులు లక్ష్మయ్య మాట్లాడుతూ జగనన్న పాలనలో పేద విద్యార్థులకు వైద్య విద్యను, వైద్యంను విరివిగా అందించాలన్న సంకల్పంతో మెడికల్ కాలేజీలను నిర్మిస్తే ఈ ప్రభుత్వం వాటిని పేదలకు దూరం చేయాలని అడ్డగోలుగా ప్రయివేటీకరణకు టెండర్లు పిలవడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం కుట్రలు చేసి ప్రశ్నించే వారి గొంతు నులిమేయడమే కాకుండా పేదలకు అందాల్సిన ఖరీదైన వైద్య విద్యను దూరం చేస్తోందని, ఈ చర్య క్షమించరానిదన్నారు. అన్ని వర్గాల ప్రజలు దీనిపై స్పందించి గత ప్రభుత్వంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మల్లారపు వాసు, చంద్రగిరి మండలం ఎస్సీసెల్ అధ్యక్షులు అజయ్, విద్యార్థి విభాగం నేత ప్రేమ్‌కుమార్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షలతో పేదలకు మెరుగైన వైద్యం, వైద్య విద్యను దూరం చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ ఎస్సీ విభాగపు నేతలు సందిపుట్టి బాల, వినోద్, ప్రవీణ్, హరి, పందిటి గోపి, మురళి, రమేష్, రాజ, పాకాల మండలం నుంచి ఎస్సీ సెల్ అధ్యక్షులు భాను, గోపి, మనోజ్, వినోద్, హరీష్‌లతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడిపత్రి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు గా జూటూరు షహరాబాను నియామకం

**యాడికి ప్రతినిధి సెప్టెంబర్ 30:** యాడికి మండల కేంద్రానికి చెందిన సామాజికవేత్త, స్టాంప్ రైటర్ జూటూరు రజాక్ సతీమణి షహరాబాను తాడిపత్రి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు గా నియామకం జరిగింది. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మార్కెట్ అధికారులు జూటూరు షహరాబానుకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో దసరా పండుగను పురస్కరించుకొ ని జూటూరు రజాక్ సతీమణి షహరాబానుకు తాడపత్రి మార్కెట్ యార్డు డైరెక్టర్ గా నియామకం కావడంతో యాడికి మండల ప్రజలు ముస్లిం సోదరులు ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ రజాక్ షహరాబానుకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



# చింతలపూడి సచివాలయ ఉద్యోగులు సమస్యలపై వినతి పత్రంను చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ కి అందజేశారు



**ఏలూరు జిల్లా 30:**రాష్ట్ర గ్రామ/ వార్డు సచివాలయం ఉద్యోగుల ఐక్య వేదిక పిలువు మేరకు... చింతలపూడి మండలంలోని సచివాలయం సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం చింతలపూడి ఎమ్మెల్యే రోషన్కి వినతిపత్రం సమర్పించారులి

# సెట్టూరు మండలం ములకలేడు గ్రామ పంచాయితీ లో గ్రామసభ

**సెట్టూరు మండలం 30:**సెట్టూరు మండల ములకలేడు గ్రామంపంచాయితీలో ఈరోజు ఉపాధి హామీ పనులకు 25వ తేదీ నుండి డిఆర్పి సహాయంతో మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పి నాగరాజు ప్రస్తుత ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ తో కలిసి ఈరోజు వరకు సోషల్ ఆడిట్ చేయడం జరిగింది . దానికి సంబంధించి సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించడం జరిగింది 2024 /25 సంవత్సరానికి సంబంధించినా ఉపాధి హామీ పనులకు సోషల్ ఆడిట్ గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మండల కన్వీనర్ టి ఆర్ తిప్పేస్వామి ఎంపీటీసీ నింగప్ప మాజీ ఎంపీటీసీ బొమ్మయ్య డిఆర్పి %ూ% రవి ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ బొట్టు బాబు, సుబ్బి ,కుమార్ ఇతరగ్రామ పెద్దలు, ప్రజలు ఉపాధి కూలీలు పాల్గొని గ్రామ సభను విజయవంతం చేశారు.



# రోడ్డు సెంటర్లో ముసుగు వేసి ఉన్న సీతారామరాజు విగ్రహం





**అల్లూరి జిల్లా :** అడ్డతీగల మండలం జడేర్ సెంటర్లో మన మన్యం వీరుడు అయినటువంటి, మన గిరిజనుల దేవుడు, అయినా అల్లూరి సీతారామరాజు, విగ్రహం ముళ్ళపదలలో, ముసుగు వేసి, ఉన్నది. ఈ సెంటర్ లో ఈ విగ్రహాన్ని పట్టించుకునే నాథుడు లేకపాయే, మన గిరిజనులు దేవుడైనటువంటి సీతారామరాజు గారి విగ్రహాన్ని, అల్లూరు జిల్లాగా పేరు పొందిన, మన గిరిజనుల సమాజంలో, ఈ విగ్రహాన్ని ముళ్ళ పొదలలో, ముసుగు వేసి, శుభ్రం చేయకుండా అలాగే ఉంచేశారు. దీనిపై గిరిజనులందరూ వెంటనే స్పందించి, ఆ విగ్రహాన్ని శుభ్రం చేసి, ఆ దేవుడి యొక్క విగ్రహాన్ని వెలుగులోకి తీసుకొస్తారని, ఈ వార్తలు మీడియా ద్వారా తెలియజేయడమైనది.


# ధర్మవరం ప్రశాంతంగా ఉండాలన్నాదే మా లక్ష్యం- పరిటాల శ్రీరామ్



**ధర్మవరం సెప్టెంబర్ 30 ప్రతినిధి:** ధర్మవరం నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలన్నాదే మా లక్ష్యమని తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా నూతన కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ను మంగళవారము మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా గల పలు సమస్యలను జిల్లా కలెక్టర్కు వివరించారు. చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇటీవల కురిసిన వర్షాలకు నష్టం పోయిన చేనేతలకు పరిహార%శీ%, మహిళలకు ఉపాధి కల్పించే అంశాలు, రైతులు సమస్యలు, హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరంది%శీ%చే విషయాల గురించి చర్చించారు.

# అంగనవాడి పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**రేణిగుంట సెప్టెంబర్30:** రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని రేణిగుంట మరియు ఏర్పేడు మండలంలోని ఖాళీగా ఉన్న అంగనవాడి పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సిడిపిఓ కే కృష్ణవేణి తెలిపారు ఏర్పేడు మండలంలోని రాజులపాలెం ఎసి ( కేటగిరి ) అంగన్వాడి కార్యకర్త పోస్ట్ మునగలపాలెం ఎసి ( కేటగిరి) సహాయకురాలు పోస్ట్ పోతుమానుగుంట వై సి ఎస్టి( కేటగిరి) సహాయకురాల పోస్టు, రేణిగుంట మండలంలోని బుగ్గ వీధి బీసీ -ఏ ( కేటగిరి) సహాయకురాలు, మరియు తూకివాకం పిహెచ్సి- వి హెచ్ ( కేటగిరి) సహాయకురాలు పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థినులు స్థానిక వివాహిత మహిళలు మాత్రమే, పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఈ ఏడాది జూలై ఒకటవ తేదీకి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలలోపు ఉండాలని కేటాయించిన కేటగిరికి సంబంధించిన వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తులు అక్టోబర్ 1 నుండి 15 అక్టోబర్ 2025 సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులకు పదో తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్, రేషన్ కార్డు తదితర పత్రములు జతపరచ వలెనని తెలిపినారు కె కృష్ణవేణి సిడిపిఓ రేణిగుంట ప్రాజెక్టుం



# మహిషాసుర మర్దని అలంకరణలో పెద్దమ్మ తల్లి.





**యాడికి ప్రతినిధి సెప్టెంబర్ 30 :**యాడికి శ్రీ. పెద్దమ్మ తల్లికి దసరా శరన్నవరాత్రులలో భాగంగా తొమ్మిదవ రోజు మహిషాసుర మర్దని అలంకరణ చేయడం జరిగింది హెూమాధి కార్యక్రమం షోడశోపచారాలు అన్ని నిర్వహిస్తూ మహిషాసుని దున్నపోతు మట్టి బొమ్మతో అలంకరించి మైలారి అనే అమ్మవారి ప్రతిరూపం అయిన మనిషితో సంహరించే ప్రదర్శన చేపించడం జరిగింది. పెద్ద ఎత్తున మహిళలు,పురుషులు పిల్లలు పాల్గొని చాలా ఉత్సాహవంతంగా జై పెద్దమ్మతల్లి జై జై పెద్దమ్మ తల్లి అంటూ నినాదాలు చేశారు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం అంతా యాడికి పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

# హైదరాబాద్‌కు ఆసియా కప్ హీరో.



ఆసియా కప్ ఫైనల్ హీరో తిలక్ వర్మ స్వదేశం చేరుకున్నాడు. పాకిస్థాన్‌పై ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించిన అతడు సోమవారం హైదరాబాద్ విమానాశ్రయంలో దిగాడు. దాంతో.. ఈ స్టార్ క్రికెటర్‌కు అభిమానులు ఘన స్వాగతం పలికారు ఆసియా కప్ హీరోను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సోని బాల దేవీ సన్మానించారు. తిలక్‌ను చూసేందుకు ఫ్యాన్స్ పోటీ పడ్డారు. కారులో ఎక్కిన తర్వాత టీమిండియా స్టార్ అందరికీ అభివాదం చేస్తూ ముందుకెళ్లాడు. ప్రస్తుతం వైరలవుతోంది.గుర్తిండిపోయే ఇన్నింగ్స్ ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఆసియా కప్ ఫైనల్లో తిలక్ కలకాలం గుర్తిండిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. పాక్ నిర్దేశించిన 147 పరుగుల ఛేదనలో 20కే మూడు కీలక వికెట్లు పడినవేళ క్రీజులోకి వచ్చిన ఈ లెఫ్ట్ హ్యాండర్ జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్నాడు. సంజూ శాంసన్(24), శివం దూబే(33)లతో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన తిలక్.. హ్యారిస్ రవుఫ్ వేసిన 19వ ఓవర్లో సిక్సర్‌తో జట్టు విజయాన్ని ఖాయం చేశాడు. చివరి ఓవర్లో రింకూ సింగ్ బౌండరీతో టీమిండియా ఐదు వికెట్లతో పాక్‌ను చిత్తు చేసి తొమ్మిదోసారి ఛాంపియన్‌గా నిలిచింది.

# ఆసియా కప్‌లో విధ్వంసం

## పెళ్లికి ముందే సోదరి కలను నిజం చేశాడుగా.



ఆసియా కప్‌లో భారత క్రికెటర్ అభిషేక్ శర్మ కొనసాగించిన విధ్వంసం మామూలుది కాదు. పవర్ ప్లేలో మెరుపు బ్యాటింగ్‌తో భారత జట్టు విజయాల్లో కీలకమయ్యాడీ ఓపెనర్. ఫైనల్లో విఫలమైనా.. మూడు హాఫ్ సెంచరీలతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు అందుకున్నాడీ యంగ్‌స్టర్. ఈ మెగా టోర్నీలో అభిషేక్ ఆటకు అభిమానులు ఫిదా అయిపోగా. అతడి కుటుంబ సభ్యులు పట్టలేనంత సంతోషంలో ఉన్నారు. అభిషేక్ సోదరి కోమల్ శర్మ అయితే తెగ సంబురపడిపోతోంది. తన పెళ్లికి ముందే ట్రోఫీ కలను సాకారం చేశాడని ఆమె పొంగిపోతోంది.'మా సోదరుడు అభిషేక్ ఆసియా కప్ ట్రోఫీ విజేతగా నిలిచినందుకు చాలా గర్వంగా ఉంది. టోర్నీ ఆసాంతం అతడు చాలా గొప్పగా ఆడాడు. నా పెళ్లికి ముందు ఇలాంటి బహుమతి అందుకోవాలని ఆశించాను. అనుకున్నట్టే అభిషేక్ నా కలను నిజం చేశాడు. టోర్నీ ఆరంభానికి ముందే టీమిండియా విజేతగా నిలుస్తుందని నాకు తెలుసు' అని కోమల్ వెల్లడించింది.ఆసియా కప్‌లో అభిషేక్ ప్రదర్శన పట్ల అతడి తల్లి మంజు శర్మ సైతం ఆనందంతో ఉంది. తమకు అందరూ శుభాకాంక్షలు చెబుతున్నారని, తమ కుమారుడిని చూస్తే చాలా గర్వంగా ఉందని ఆమె తెలిపింది. ఆసియా కప్‌లో 200 స్ట్రయిక్ రేటుతో విరుచుకుపడిన అభి.. 314 రన్స్‌తో టాప్ స్కోరర్ గా అవతరించాడు. కోమల్‌కు ఇటీవలే లోవిష్ ఒబెరాయ్‌తో నిశ్చితార్థం జరిగింది.

# భారత్‌కు ట్రోఫీ ఎలా దక్కుతుంది

## వాళ్లు క్రికెట్‌ను అవమానించారు: పాక్ కెప్టెన్



ఆసియా కప్-2025 టోర్నీ ఆట కంటే ఇతర విషయాలతోనే ఎక్కువ చర్చనీయాంశంగా మారింది. దాయాది దేశాలైన భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఆటను వెనక్కి నెట్టేశాయి. మ్యాచ్ అనంతరం మైదానంలో చోటుచేసుకున్న వివాదాలే హైలైట్ అవుతున్నాయి. ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్ అనంతరం ఆ వివాదాలు మరింత ముదిరాయి. ఏసీసీ అధ్యక్షుడు, పీసీబీ చీఫ్ నఖ్వీ నుంచి ట్రోఫీ తీసుకోవడానికి టీమిండియా నిరాకరించింది. దీంతో ఆయన ట్రోఫీ తీసుకుని వెళ్లిపోయారు ఈ మొత్తం పరిణామాలపై పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా స్పందించాడు. ప్రెస్ కాన్ఫరెన్స్‌కు హాజరైన సల్మాన్.. టీమిండియా తీరుపై విమర్శలు గుప్పించాడు. 'ఆసియా కప్‌లో భారత్ ప్రవర్తన ఆశ్చర్యం కలిగించింది. మాతో కరచాలనం చేయకపోవడం నిరాశ కలిగించింది. వాళ్లు క్రికెట్‌నే అవమానపరిచారు. మెరుగైన జట్లు ఇలా చేయవు. టోర్నీ ఆరంభానికి ముందు విలేకరుల సమావేశంలో సూర్య నాతో కరచాలనం చేశాడు. ఆ తర్వాత అతడికి ఎవరి నుంచో ఆదేశాలు వచ్చాయి' అని సల్మాన్ పేర్కొన్నాడు.'పై నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారమే టీమిండియా ఆటగాళ్లు మాతో కరచాలనం చేయలేదు. ఆసియా కప్ విజేతలకు ఏసీసీ అధ్యక్షుడు ట్రోఫీ బహూకరించడం అనేది ఆనవాయితీ . అతడి నుంచి ట్రోఫీ అందుకోకపోతే మీకు అదెలా వస్తుంది' అని సల్మాన్ ప్రశ్నించాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్ కార్యక్రమంలో రన్నరప్ చెక్‌ను సల్మాన్ విసిరేసిన విపరీతంగా వైరల్ అవుతోంది.

# పాక్ ఓటమిలో ఇంత స్టోరీ ఉందా

ఆసియా కప్ 2025 ఫలితం టోర్నమెంట్ ప్రారంభం కావడానికి ముందే ఊహించినట్లే జరిగింది. భారత జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా తొమ్మిదోసారి టైటిల్ గెలుచుకుంది. టీ20 క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఫైనల్‌లో టీమిండియా పాకిస్తాన్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించి, టోర్నమెంట్‌లో వారిపై హ్యాట్రిక్ విజయాలు సాధించింది. టీమిండియా పాకిస్తాన్‌ను ఓ ఉచ్చులో బిగించింది. కేవలం ఐదుగురు ఆటగాళ్లు మాత్రమే విజయాన్ని సాధించారు. కాబట్టి, తుది విజయం చాలా ప్రత్యేకమైనది.దుబాయ్‌లో జరిగిన ఫైనల్ ఈ ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన మూడవ మ్యాచ్. టీమిండియా మొదటి రెండు మ్యాచ్‌లను ఏకపక్షంగా గెలిచింది. కానీ, ఫైనల్ ఉత్కంఠభరితమైన పోటీగా సాగింది. పాకిస్తాన్ భారత్‌ను అనేకసార్లు ఒత్తిడిలోకి నెట్టింది. అయితే, ఇది ఫలితాన్ని మార్చలేదు. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా విజయం సాధించింది. అయితే, టీం ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించిన ఐదుగురు ఆటగాళ్ళు తమ ఎడమచేతి వాటం ప్రతిభతో పాకిస్తాన్‌ను నాశనం చేశారు.బౌలింగ్‌లో సమస్యగా మారిన కుల్దీప్-అక్షర్..స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. టోర్నమెంట్‌లో అత్యధిక వికెట్లు తీసిన కుల్దీప్ ఫైనల్‌లో నాలుగు వికెట్లు పడగొట్టాడు. వాటిలో మూడు ఒకే ఓవర్‌లో వచ్చాయి. ఈ ఓవర్ పాకిస్తాన్ వెన్ను విరిచింది. భారీ స్కోరు సాధించాలని చూస్తున్న పాక్ జట్టు కేవలం 146 పరుగులకే కుప్పకూలింది. కుల్దీప్‌తో పాటు మరో ఎడమచేతి వాటం స్పిన్నర్ అక్షర్ పటేల్ కూడా బౌలింగ్ కు దోహదపడ్డాడు. వరుసగా రెండు ఓవర్లలో మొహమ్మద్ హారిస్, హుస్సేన్ తలత్‌లను అవుట్ చేశాడు. అక్షర్ 26 పరుగులకు రెండు వికెట్లు పడగొట్టాడు.బ్యాట్‌తో బ్యాండ్ బచాయించిన తిలక్, శివం దుబే.బౌలర్ల తర్వాత ఎడమచేతి వాటం బ్యాటర్స్ వంతు వచ్చింది. వారిలో అతి పెద్ద పేరు అభిషేక్ శర్మ, అతను ఇప్పటికే టోర్నమెంట్‌లో సంచలనం సృష్టించాడు. అయితే, ఈసారి అతను



ఫైనల్‌లో విఫలమయ్యాడు. 5 పరుగులకే అవుట్ అయ్యాడు. కానీ అతని వారసుడు 'ఎడమ' తిలక్ వర్మ విజయాన్ని తుఫానుగా తీసుకున్నాడు. క్లిష్ట పరిస్థితి నుంచి భారత జట్టు కాపాడిన తిలక్, 53 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా ఇన్నింగ్స్ ఆడి జట్టును విజయపథంలో నడిపించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ శివం దూబే అతనికి మద్దతు ఇచ్చాడు. అతను కేవలం 22 బంతుల్లో 33 పరుగులు చేసి, మ్యాచ్‌ను భారత్‌కు అనుకూలంగా మార్చాడు. శివం తన కుడిచేతి వాటం బౌలింగ్‌తో కూడా తన సహకారాన్ని అందించాడు. తన మూడు ఓవర్ల స్పెల్‌లో కేవలం 23 పరుగులు మాత్రమే ఇచ్చాడు. తరువాత వచ్చిన ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ రింకు సింగ్‌కు టోర్నమెంట్ మొత్తంలో అవకాశం ఇవ్వలేదు. కానీ, ఫైనల్‌లో అవకాశం లభించింది. అది కూడా చివరి ఓవర్‌లో. టీమిండియాకు మూడు బంతుల్లో రెండు పరుగులు అవసరమైనప్పుడు, రింకు తన మొదటి బంతిని ఆడి, నేరుగా ఫోర్ కొట్టి, మ్యాచ్‌ను ముగించి, జట్టును ఛాంపియన్‌గా మార్చాడు.

# మార్కెట్ రాబడి 0 గడిచిన ఏడాదిగా సెన్సెక్స్ 5,410, నిఫ్టీ 1,560 పాయింట్లు పతనం



నిరుడు ఆల్‌టైమ్ హై రికార్డులతో ఉర్రూతలూగించిన దేశీయ స్టాక్ మార్కెట్లు.. గడిచిన ఏడాది కాలంగా మాత్రం ఉసూరుమనిపిస్తున్నాయి. అటు బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్‌ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) రెండూ మదుపరులకు నష్టాలనే మిగిల్చాయి మరి. బీఎస్‌ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 5,400 పాయింట్లకుపైగా, ఎన్‌ఎస్‌ఈ సూచీ నిఫ్టీ 1,500 పాయింట్లదాకా పడిపోయాయి. అమ్మకాల ఒత్తిడిలో.నిజానికి అంతర్జాతీయ మార్కెట్లలో చాలావరకు సూచీలు ఏడాదిగా నష్టాల్లోనే కదలాడుతున్నాయి. అయితే భారతీయ స్టాక్ మార్కెట్లు మాత్రం అనేక ప్రోత్సాహకాలిచ్చినా నిరాశపరుస్తున్నాయి. బడ్జెట్‌లో ఆదాయ పన్ను (ఐటీ) మినహాయింపు పెంపు, ఇటీవల వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారం తగ్గింపు, వరుస ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్ల కోతలు, దేశీయ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు స్థిరంగా సాగుతున్నా.. సూచీలు లాభాలకు దూరంగానే ట్రేడ్ అవుతున్నాయి. బీఎస్‌ఈ బ్లూచిప్ ఇండెక్స్ సెన్సెక్స్ విషయానికే వస్తే.. 6.5 శాతం క్షీణించింది. అలాగే బీఎస్‌ఈ స్మాల్, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లు 4 శాతానికిపైగా పతనమయ్యాయి. ఇదీ సంగతి.మార్కెట్ నష్టాలకు దారితీసిన పరిస్థితుల గురించి మాట్లాడాల్సి వస్తే.. నిరాశాజనకంగా కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ఫలితాలు, అమెరికాతో కుదరని వాణిజ్య ఒప్పందం, భారంగా మారిన సుంకాలు, విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణ వంటివి ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఈ రు 62 బిలియన్ డాలర్ల పెట్టుబడులు గుమ్మరించినా.. విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు దాదాపు 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. మ్యాచువల్ ఫండ్స్‌ల్లోకి కూడా ఇన్వెస్ట్‌మెంట్స్ క్షీణించాయి. వీటన్నిటి ప్రభావం మార్కెట్లపై ఉందని మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు.ఏడోరోజూ అదే తీరుదేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఏడోరోజూ నష్టపోయాయి. లాభాల్లో ప్రారంభమైనా అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాల్లోకి నెట్టాయి. దీంతో సెన్సెక్స్ 61.52 పాయింట్లు కోల్పోయి 80,364.94 వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 19.80 పాయింట్లు నష్టపోయి 24,634.90 వద్ద స్థిరపడింది. , ఎఫ్‌ఎంసీజీ రంగ షేర్లు పడిపోయాయి.

# సామాన్యులకు ఆర్బీఐ గుడ్‌న్యూస్ అక్టోబర్ 1 నుంచి అమలు




సాధారణ ప్రజలకు ఉపశమనం కలిగించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణాలకు సంబంధించి అనేక ప్రధాన మార్పులను ప్రకటించింది. రుణాలు పొందడాన్ని సులభతరం చేయడానికి, పెద్ద రుణాలకు సంబంధించిన నియమాలను కొద్దిగా సడలించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనేక కొత్త మార్పులను ప్రకటించింది. ఈ మార్పులలో మూడు అక్టోబర్ 1 నుండి అమల్లోకి వస్తాయి. మిగిలిన నాలుగు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయి.ఇప్పుడు మీరు ఫ్లోటింగ్ రేటు రుణం తీసుకుంటుంటే బ్యాంకులు మూడు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధికి ముందే మీ ని తగ్గించవచ్చు. ఇది మీకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది. బహుశా మీ ని తగ్గించవచ్చు. అదనంగా స్థిర-రేటు రుణాలపై ఉన్నవారికి ఫ్లోటింగ్ రేటుకు మారే అవకాశం ఇవ్వవచ్చు. ఇది తప్పనిసరి కాకపోయినా, బ్యాంకులు కోరుకుంటే ఈ ఎంపికను అందించవచ్చు. ఇది రుణగ్రహీతలకు వశ్యతను అందిస్తుంది. వారి సమయానికి సరైన వడ్డీ రేటును ఎంచుకోవడం సులభతరం చేస్తుంది. బంగారు రుణం పొందడం ఇప్పుడు సులభతరం:మీరు బంగారు రుణం తీసుకోవాలని ఆలోచిస్తుంటే మీకు శుభవార్త ఉంది. ఇప్పుడు ఆభరణాల వ్యాపారులు మాత్రమే కాకుండా బంగారాన్ని ముడి పదార్థంగా ఉపయోగించే చిన్న వ్యాపారాలు, చేతివృత్తులవారు వంటి ఎవరైనా కూడా బ్యాంకుల నుండి బంగారంపై రుణాలు తీసుకోవచ్చు. ఇది చిన్న వ్యాపారాలకు పని మూలధనాన్ని సేకరించడం సులభతరం చేస్తుంది. అదనంగా ఆర్‌బిఐ గోల్డ్ మెటల్ లోన్‌ల (జిఎంఎల్) తిరిగి చెల్లించే వ్యవధిని 180 రోజుల నుండి 270 రోజులకు పెంచాలని ప్రతిపాదించింది. ఇంకా తయారీయేతర ఆభరణాల రిటైలర్లు ఇప్పుడు ఉపయోగించుకోగలుగుతారు. ఈమార్పులన్నీ,ఆభరణాల రంగాలక చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. బ్యాంకులకు మూలధనాన్ని సేకరించడం సులభం:బ్యాంకులు ఆఫ్‌షోర్ మార్కెట్ల ద్వారా నిధులను సేకరించడానికి మార్గాన్ని సులభతరం చేసింది. బ్యాంకులు ఇప్పుడు విదేశీ కరెన్సీ లేదా రూపాయలలో బాండ్లను జారీ సేకరించవచ్చు. ఇది బ్యాంకుల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది. అలాగే అవి మరిన్ని రుణాలు ఇవ్వడానికి వీలు కల్పిస్తుంది. భారతదేశంలో పనిచేస్తున్న విదేశీ బ్యాంకు శాఖల నిబంధనలకు కూడా మార్పులను ప్రతిపాదించింది. కొత్త నియమాలు ఇప్పుడు వాటి పెద్ద రుణ ఎక్స్‌పోజర్‌లు, ఇంటర్-గ్రూప్ లావాదేవీలకు వర్తిస్తాయి. ఇది ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.క్రెడిట్ డేటా, ఖచ్చితమైనదిగా ఉంటుంది:బ్యాంకులు, ఆర్థిక సంస్థలు క్రెడిట్ బ్యూరోలకు డేటాను వారానికి ఒకసారి (ప్రతి రెండు వారాలకు ఒకసారి) సమర్పించాలని ఆర్బీఐ సిఫార్సు చేసింది. ఇది వ్యక్తుల క్రెడిట్ నివేదికలలో లోపాలను తగ్గిస్తుంది. వాటిని సకాలంలో సరిదిద్దడానికి వీలు కల్పిస్తుంది. ఇంకా గుర్తింపు ప్రక్రియను సులభతరం చేస్తూ, %జఖ్జ% నంబర్ ఇప్పుడు నివేదికలో చేర్చబడుతుంది.

# రూ.5కే వాటర్ బాటిల్ రిలయన్స్ సంచలనం




దేశంలో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ మార్కెట్‌ను రిలయన్స్ ఇండస్ట్రీస్ పూర్తిగా మార్చేయనుంది. ఇప్పటికే జియో, కాంపా కోలాతో మార్కెట్‌లో సంచలనం సృష్టించిన రిలయన్స్ ఇప్పుడు వాటర్ రంగంలో అడుగుపెట్టి.. ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చేందుకు సిద్ధమైంది. సుమారు రూ. 20వేల కోట్ల విలువైన ఈ మార్కెట్‌లో.. రిలయన్స్ తన కొత్త బ్రాండ్‌లైన కాంపా ష్యూర్.. అతి తక్కువ ధరకే వాటర్ బాటిల్ తీసుకరానుంది. కాంపా ష్యూర్, ఇండిపెండెన్స్ వాటర్ బ్రాండ్లు మార్కెట్‌లో ఉన్న వాటి కంటే 20-43 శాతం తక్కువ ధరలకు విక్రయించేందుకు రిలయన్స్ సిద్ధమైంది. ఈ వ్యూహం డ్రింకింగ్ వాటర్ రంగంలో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ స్థానాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుంది.ధరల పోలిక: 20-43% తక్కువ. రిలయన్స్ తీసుకొచ్చిన ధరలు, ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న బిస్లెరి, ఆక్వాఫినా, కిన్లీ వంటి కంపెనీల కంటే 20శాతం నుండి 43శాతం వరకు తక్కువగా ఉన్నాయి.ధరల ఇలా ఉండే అవకాశం :250 వాటర్ బాటిల్ 5 ( బిస్లెరి రూ.7) వాటర్ బాటిల్ 10 ( కిన్లీ రూ.13)1 లీటర్ కాంపా ష్యూర్ బాటిల్: రూ. 15 (బిస్లెరి, ఆక్వాఫినా, కిన్లీలకు రూ. 20)2 లీటర్ కాంపా ష్యూర్ ప్యాక్: రూ. 25 (ప్రత్యర్థులకు రూ. 30%-35)1.5 లీటర్ ఇండిపెండెన్స్ బాటిల్: రూ. 20 (ప్రత్యర్థులకు రూ. 30%-35)సెప్టెంబర్‌లో మొదలైన కాంపా ష్యూర్ బ్రాండ్.. అక్టోబర్ నాటికి దేశమంతటా అందుబాటులోకి రానుంది. ఈ ధరల తగ్గింపు వలన ప్రజలకు తక్కువ ధరకే మంచి నీరు లభిస్తుంది. జియో, కాంపా కోలా ఫార్ములా: రిలయన్స్ గతంలో టెలికాంలో జియోతో కూల్ డ్రింక్ రంగంలో తక్కువ ధరలకే కాంపా కోలాను తీసుకొచ్చింది. అదే వ్యూహాన్ని ఇప్పుడు వాటర్ వ్యాపారంలో అమలు చేస్తోంది.ఇతర కంపెనీలపై ప్రభావంనీటి సరఫరా సరిగా లేకపోవడం, జనాభా పెరగడం వంటి కారణాల వలన బాటిల్ వాటర్ అమ్మకాలు బాగా పెరుగుతున్నాయి. గత 5 ఏళ్లలో ఈ మార్కెట్ 40-45శాతం పెరిగింది. ప్రస్తుతానికి బిస్లెరి 36శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో ఉంది. రిలయన్స్ ధరల యుద్ధం కారణంగా మార్కెట్‌లో పెద్ద మార్పులు వస్తాయి.బిస్లెరి, కోకా-కోలా, పెప్సికో వంటి కంపెనీలు తమ మార్కెట్ వాటాను కాపాడుకోవడానికి తమ ధరలను తగ్గించవలసి లేదా కొత్త ఆఫర్‌లను ప్రకటించవలసి వస్తుంది. అయితే పెద్ద పంపిణీ నెట్‌వర్క్, తయారీ సౌకర్యాలు రిలయన్స్‌కు సవాలుగా ఉండవచ్చు. మొత్తంగా రిలయన్స్ ప్రవేశం వలన దేశంలో బాటిల్ వాటర్ ధరలు తగ్గే అవకాశం ఉంది.

# హాలీవుడ్ స్థాయి గ్యాంగ్‌స్టర్ చిత్రం



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన చిత్రంపై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసల జల్లు కురిపించారు. సోమవారంకుటుంబంతో కలిసి ఈ సినిమా చూసిన చిరంజీవి.. చిత్రం అద్భుతంగా ఉందని, హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ఉందని కొనియాడారు. సినిమా చూసిన అనుభూతిని ఆయన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు.మా కుటుంబంతో కలిసి " సినిమా చూశాను. ఈ సినిమాలో ప్రతి బిట్ ఎంతగానో ఎంజాయ్ చేశాను. సరైన భావోద్వేగాలను నిలుపుకుంటూనే హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గకుండా అద్భుతంగా తీసిన అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్ చిత్రం ఇది. అలాగే ఈ సినిమా దర్శకుడు సుజిత్ పనితీరు అద్భుతం మొదటి నుంచి చివరి వరకు దర్శకుడు సినిమాను అసాధారణ రీతిలో ఊహించారు. తెరపై కల్యాణ్ బాబును చూసి చాలా గర్వంగా అనిపించింది. తన స్వాగ్‌తో సినిమాను నిలబెట్టి, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పండుగను అందించారు అంటూ చిరు అన్నారు.మరోవైపు సంగీత దర్శకుడు తమన్‌తో పాటు ఇతర సాంకేతిక నిపుణులను కూడా చిరంజీవి అభినందించారు. తమన్ సంగీతం కోసం తన హృదయాన్ని, ఆత్మను పారబోశారు, రవి కె. చంద్రన్ అద్భుతమైన విజువల్స్ అందించారు ఎడిటింగ్ మరియు ఆర్ట్‌వర్క్ సూపర్. ఈ టీమ్ లోని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేసి అత్యుత్తమమైన అవుట్‌పుట్‌ను అందించారు. నిర్మాత మరియు చిత్ర బృందానికి నా శుభాకాంక్షలు అని చిరంజీవి రాసుకోచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.

# ఇక చాలు ఆపండి ఇదే లాస్ట్ వార్నింగ్





సోషల్ మీడియాలో సినీతారల పర్సనల్ విషయాలపై నిత్యం ఏదోక రూమర్ వినిపిస్తూనే ఉంటుంది. తాజాగా ఓ హీరోయిన్ తన గురించి వస్తున్న రూమర్స్ పై గట్టిగానే రియాక్ట్ అయ్యింది. ఇక పై హద్దులు దాటితే ఊరుకునేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.. ? తన పేరు మహిమా నంబియార్. మలయాళీ చిత్రపరిశ్రమలో గత 15 ఏళ్లుగా కథానాయికగా రాణిస్తుంది. మలయాళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి స్టార్ స్టేటస్ సంపాదించుకున్న ఆమె.. ఇప్పుడు తెలుగులోకి ఎంట్రీ ఇస్తుంది. శ్రీవిష్ణుతో కలిసి ఓ సినిమాలో నటిస్తుంది. ఈ చిత్రాన్ని కోన వెంకట్, దర్శకుడు జానకి రామ్ మారెళ్ల తెరకెక్కించనున్నారు. ఇప్పటివరకు మలయాళంలో దాదాపు 50కి పైగా సినిమాల్లో నటించారు.ఇవి కూడా చదవండి : : తెలుగులో సెన్సేషన్ హీరోయిన్.. కుర్రాళ్ల ఆరాధ్య దేవత.. ఇప్పుడు ఇలా..ఇదిలా ఉంటే మహిమా నంబియార్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటారు. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంటారు. అయితే గత కొన్ని రోజులుగా కొంతమంది వ్యక్తిగత ఫోటోస్ షేర్ చేస్తున్నారు. దీంతో మానసిక క్షోభకు గురైన ఆమె.. తన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేసింది. "గత కొన్ని రోజులుగా కొంతమంది నా పేరుతో తప్పుడు, అసభ్యకరమైన వ్యాఖ్యలతో ఫోటోస్ షేర్ చేస్తున్నారు. నా గురించి పూర్తిగా అవాస్తవాలను ప్రసారం చేస్తున్నారు. అలాంటి వదంతులను ఇప్పటివరకు సహిస్తూ వచ్చాను. ఇకపై సహించేది లేదు. ఒకవేళ ఎవరైనా హద్దులు దాటి నాపై అసత్య ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాను. ఇదే నా చివరి హెచ్చరిక. హద్దులు దాటితే ఊరుకునేది లేదు " అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఆమె చేసిన పోస్ట్ నెట్టింట వైరలవుతుంది.మహిమా నంబియార్ సినిమాల విషయానికి వస్తే.. ఆమె చివరగా బ్రోమాన్స్ చిత్రంలో కనిపించింది. అలాగే సత్యరాజ్, సూరి కలిసి నటిస్తున్న మందాడి చిత్రంలోనూ కనిపించనుంది. తమిళ రీమేక్ అయిన బెల్ బాటమ్ చిత్రంలో నటించనున్నట్లు ప్రకటించారు.

# ఒకే ఒక్క డిజాస్టర్ పడింది

## దెబ్బకు ఏడాదికి పైగా కనిపించకుండా పోయింది



ఇండస్ట్రీలో చాలా మంది యంగ్ బ్యూటీలు సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. క్రేజీ ఆఫర్స్ అందుకుంటూ కుర్ర భామలు దూసుకుపోతున్నారు. ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోతున్నారు. చిన్న సినిమాలతోనే సూపర్ హిట్స్ అందుకుంటూ దూసుకుపోతున్నారు. ఒక్క సినిమా రిలీజ్ అవ్వగానే మినిమమ్ మూడు సినిమాలను లైనప్ చేస్తున్నారు. కానీ ఈ అమ్మడు మాత్రం అలా కాదు.. హీరోయిన్ గా మూడు సినిమాలు చేసింది. వాటిలో రెండు సూపర్ హిట్స్.. ఒకటి డిజాస్టర్. మొదటి రెండు సినిమాలు హిట్ అవ్వగానే ఈ అమ్మడు పేరు ఇండస్ట్రీలో గట్టిగా వినిపించింది. ఇక ఒక్క సినిమా డిజాస్టర్ అవ్వగానే సినిమాలకు గ్యాప్ తీసుకుంది.అప్పుడు చైల్డ్ ఆర్టిస్ట్.. ఇప్పుడు కుర్రాళ్లకు చమట్లు పట్టిస్తున్న భామ..! ఎవరో తెలుసా.?అయితే ఆమె నిజంగానే గ్యాప్ తీసుకుందా లేక అవకాశాలు రావడంలేదా అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంతకూ ఆ అమ్మడు ఎవరో తెలుసా.? చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎన్నో సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది. కానీ హీరోయిన్ గా అదృష్టం కలిసి రావడం లేదు ఆమెకు.. తెలుగులో చాలా మంది చైల్డ్ ఆర్టిస్ట్ లు తమ నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.పదుల సంఖ్యలో చైల్డ్ ఆర్టిస్ట్ సినిమాలుగా చేసి ఇప్పుడు హీరో, హీరోయిన్స్ గా మారిన వారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు ఆమె కావ్య కళ్యాణ్ రామ్. ఈ చిన్నది చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎన్నో సినిమాల్లో నటించి ఆకట్టుకుంది.లక్షల్లో సంపాదిస్తున్నా..శ్మశానంలో ఆరు అడుగుల స్థలం మాత్రమే ఉంది.. సీరియల్ బ్యూటీ ఓపెన్ కామెంట్స్గంగోత్రి సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తుంది. మసూద సినిమాతో హీరోయిన్ గా మారింది కావ్య కళ్యాణ్ రామ్. తొలి సినిమాతోనే హీరోయిన్ గా ఆకట్టుకుంది. తన నటనతో మెప్పించింది ఈ చిన్నది. ఆతర్వాత వేణు దర్శకత్వంలో బలగం సినిమాలో నటించింది. బలగం సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆతర్వాత ఆమె హీరోయిన్ గా చేసిన ఉస్తాద్ సినిమా డిజాస్టర్ అయ్యింది.

# బాహుబలి రీ రిలీజ్.

భారత సినీ చరిత్రను మార్చిన సినిమా 'బాహుబలి' ఇప్పుడు మరోసారి థియేటర్లకు రానుంది. ప్రభాస్, రాజమౌళి కాంబినేషన్‌లో వచ్చిన ఈ విజువల్ వండర్‌కి 10 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేకంగా 'బాహుబలి ది ఎపిక్' పేరుతో ఓ కొత్త ఎడిషన్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.ఈ సినిమా రెండు భాగాలను (బాహుబలి: ది బిగినింగ్, బాహుబలి 2: ది కన్‌క్లూజన్) కలిపి ఒకే సినిమాగా తీర్చిదిద్దారు. దాదాపు 6 గంటల నిడివి ఉన్న ఈ రెండు సినిమాలను కట్ చేసి, సుమారు 3 గంటల ప్రత్యేక ఎడిషన్‌గా రూపొందించారని సమాచారం. దీనిని అక్టోబర్ 31, 2025 న విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. గతంలో బాహుబలి 1, 2 సినిమాలు కలిపి రూ.2500 కోట్ల వరకూ వసూళ్లు సాధించాయి.భారత సినిమా ఇండస్ట్రీని పాన్ ఇండియా మార్కెట్‌గా మార్చిన సినిమాగా పేరుగాంచిన బాహుబలి ఇప్పుడు తక్కువ నిడివితో, మరింత స్పీడ్, థ్రిల్లింగ్ ఎడిట్‌తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ప్రభాస్ అభిమానులు బాహుబలి కోసం ఇప్పటి నుంచే అడ్వాన్స్ బుకింగ్ కోసం ఎదురు చూస్తున్నారు. ఒకవైపు ఈ కథ అందరికీ తెలిసినదే అయినా, థియేటర్‌లో ఫీల్ వెరే లెవెల్ అనే భావనతో మళ్లీ చూడాలనే ఆసక్తి నెలకొంది. అయితే కొంతమంది మాత్రం, టీవీలో, ఓటీటీలో పదులసార్లు చూశాం కదా%ొ% మళ్లీ ఏం చూస్తాం అనే ఆలోచనలో ఉన్నారు.ఈ క్రమంలో బాహుబలి రీ రిలీజ్ వంద కోట్లు వసూలు చేస్తుందా అనే చర్చ మొదలైంది. కొందరు ఇది సాధ్యం కాదు అని అంటున్నారు.. కొత్త సన్నివేశాలు, మరింత ప్యాక్‌డ్ ఎడిటింగ్ ఉంటే వసూళ్ల పరంగా మళ్లీ సంచలనం కావచ్చు. రాజమౌళి స్వయంగా ఈ ఎడిటింగ్‌పై కేర్ తీసుకుంటే, ప్రేక్షకులకి మళ్లీ బాహుబలి పూనకం రావడంలో ఎలాంటి సందేహం లేదు అని అభిమానులు చెబుతున్నారు. ఈ ప్రత్యేక ఎడిషన్ విడుదలకు ముందుగా ప్రభాస్, అనుష్క, తమన్నా, రాజమౌళి, కీరవాణి మీడియా ముందుకు వచ్చి సినిమాను ప్రమోట్ చేయబోతున్నారు. దీంతో రిలీజ్ హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది.అక్టోబర్ 31న 'బాహుబలి ది ఎపిక్'తో పాటు మరో సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. ఒకవైపు ఈ కథ అందరికీ తెలిసినదే అయినా, థియేటర్‌లో ఫీల్ వెరే లెవెల్ అనే భావనతో మళ్లీ చూడాలనే ఆసక్తి నెలకొంది. అయితే కొంతమంది మాత్రం, టీవీలో, ఓటీటీలో పదులసార్లు చూశాం కదా%ొ% మళ్లీ ఏం చూస్తాం అనే ఆలోచనలో ఉన్నారు.ఈ క్రమంలో బాహుబలి రీ రిలీజ్ వంద కోట్లు వసూలు చేస్తుందా అనే చర్చ మొదలైంది. కొందరు ఇది సాధ్యం కాదు అని అంటున్నారు కానీ బాహుబలి దెబ్బకి ఆ సినిమాను పోస్ట్ పోన్ చేసే అవకాశం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి




# ప్రశాంత్‌వర్మ 'మహాకాళి' నుంచి అక్షయ్ ఖన్నా ఫస్ట్ లుక్ విడుదల?

ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన 'హనుమాన్' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఆదరణ దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు ఇప్పుడు సీక్వెల్‌గా 'జై హనుమాన్' తెరకెక్కుతున్నది. అయితే ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రాబోతున్న మరోచిత్రం 'మహాకాళి'. పూజ అపర్ణ కొల్లూరు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఇండియా నుంచి వస్తున్న తొలి ఫీమేల్ సూపర్ హీరో మూవీ ఇదే కావడం విశేషం. ఆర్‌కేడీ స్టూడియోస్ పతాకంపై రమేష్ దుగ్గల్ నిర్మించనున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నామ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా దసర పండుగను పురస్కరించుకోని ఈ సినిమా నుంచి అక్షయ్ ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాలో అక్షయ్ అసురుల గురువు శుక్రచార్య పాత్రలో కనిపించబోతున్నాడుబెంగాల్ నేపథ్యంలో కాళీదేవి ప్రధానంగా నడిచే కథాంశమిదని, భారతీయ మహిళ మేకర్స్ తెలిపారు. ఐమాక్స్ త్రీడీలో కూడా ఈ సినిమాను డిజైనర్: శ్రీనాగేంద్ర తంగాల, రచయిత: ప్రశాంత్‌వర్మ, దర్శకత్వం: పూజ అపర్ణ కొల్లూరు.




# ప్రభుదేవా లవ్ స్టోరీ



ఇండియన్ మైకేల్ జాక్సన్‌గా పేరుగాంచిన ప్రభుదేవా, తన డ్యాన్స్‌తోనే కాకుండా హీరోగా, నటుడిగా, డైరెక్టర్, నిర్మాతగా కూడా సినీ ప్రపంచంలో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఆయన నటించినా, దర్శకత్వం వహించినా, ప్రతి ప్రాజెక్ట్‌కు ఓ ప్రత్యేక శైలి ఉంటుంది. తాజాగా ఆయన జగపతి బాబు హోస్ట్ చేస్తున్న "జయము నిశ్చయమ్మురా" టాక్ షోలో పాల్గొని తన వ్యక్తిగత జీవితం గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.ఈ షోలో పాల్గొన్న ప్రభుదేవా, తన భార్య అయిన హిమనీ సింగ్‌తో ప్రేమాయణం ఎలా నడిపించాడో వెల్లడించారు.ఒకసారి బాలీవుడ్‌లో సినిమా చేస్తున్నప్పుడు చేతికి గాయం అయింది. ఫిజియోథెరపీ కోసం హాస్పిటల్‌కి వెళ్లినప్పుడు హిమనీ సింగ్ అనే డాక్టర్ నాకు ట్రీట్మెంట్ ఇచ్చింది. అలా పరిచయం మొదలై ప్రేమగా మారింది. ఆ తర్వాత మేమిద్దరం పెళ్లి చేసుకున్నాం. మా పాప పేరు సియా. ఆమె నా జీవితంలోకి వచ్చినందుకు ఆనందంగా ఉంది.. కానీ చేతి నొప్పి మాత్రం ఇంకా తగ్గలేదు.. నాకు ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి వచ్చి, నన్నే ప్రేమలో పడేసావు కానీ ఆ నొప్పి మాత్రం ఇంకా ఉంది అని ఎప్పుడూ ఆమెకి చెబుతుంటాను అని చెప్పుకొచ్చాడు . ప్రభుదేవా కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి.ప్రభుదేవా 1995లో రమాలత్ అనే మహిళను ప్రభుదేవా వివాహం చేసుకున్నారు.వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నా, 2011లో విడాకులు తీసుకున్నారు. తర్వాత నటి నయనతారతో ప్రభుదేవా రిలేషన్ షిప్ కొనసాగించినట్టు వార్తలు వచ్చాయి. కానీ ఆ బంధం కూడా త్వరగానే ముగిసిపోయింది. 2020లో డాక్టర్ హిమనీ సింగ్‌ను పెళ్లి చేసుకున్నారు. ప్రస్తుతం వారికి ఒక కుమార్తె సియా ఉంది. ప్రభుదేవా భార్య హిమనీ అత్యంత ప్రైవేట్ పర్సన్. ముంబైలో డాక్టర్‌గా పని చేస్తున్న ఆమె, పబ్లిక్ అపిరియరెన్స్‌లకు దూరంగా ఉంటారు. ఒక టీవీ షోలో, మరోసారి తిరుమలలో పూజ సమయంలో మాత్రమే ఆమె కనిపించారు. ప్రభుదేవా మాత్రం ముంబైలో నివసిస్తూ, అన్ని ఇండస్ట్రీలలో వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com